ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 59 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప బుధవారం 5 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 59 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA WED 5 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## తుపాను బాధిత రైతులందరికీ పంట బీమా వర్తింపజేయాలి

- కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రైతుల పరామర్శ
- కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు





**పెన్ పవర్ డెస్క్:**టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఈ పథకం ద్వారానే ఉపశమనం లభిస్తుందని ఆయన అన్నారు.
మంగళవారం కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జగన్, పంట నష్టపోయిన రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుపాను వల్ల 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, కేవలం వరి పంటే 11 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం ఎగ్గొట్టేందుకే ప్రభుత్వం పంట నష్టం అంచనాలను తూతూమంత్రంగా చేపట్టిందని ఆరోపించారు. ఒక్క రోజులోనే లెక్కింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, కానీ క్షేత్రస్థాయిలో ఏ అధికారి పర్యటించలేదని 25 జిల్లాల రైతులు ముక్తకంఠంతో చెబుతున్నారని అన్నారు.పంటల బీమాను రద్దు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద తప్పు చేశారని, దాని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జగన్ విమర్శించారు. బీమా ప్రీమియం చెల్లించకపోవడం ప్రభుత్వ తప్పిదమే కాబట్టి, బకాయిపడ్డ రూ.600 కోట్లను ప్రభుత్వమే చెల్లించి, రాబోయే రబీ సీజన్‌కు కూడా ప్రీమియం కట్టాలని డిమాండ్ చేశారు. ఈ 18 నెలల సంకీర్ణ ప్రభుత్వ పాలనలో 16 సార్లు తుపానులు, కరవు వంటి విపత్తులు వచ్చినా రైతులకు అండగా నిలవలేదని మండిపడ్డారు.
"రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే, చంద్రబాబు ఏరియల్ సర్వే చేసి లండన్ వెళతారు... ఆయన కుమారుడు లోకేశ్ ఏమో ముంబైలో క్రికెట్ మ్యాచ్ చూస్తారు.... రైతులను గాలికి వదిలేశారు" అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రెండేళ్లుగా ఇస్తానన్న రూ.20,000 ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా కేవలం రూ.5,000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.తమ ప్రభుత్వ హయాంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాను సకాలంలో అందించామని గుర్తుచేశారు. "మేము అధికారంలో ఉన్నప్పుడు 85 లక్షల మంది రైతులకు ప్రీమియం చెల్లించాం. రూ.3,000 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాం. మొత్తం రూ.78,000 కోట్లు రైతుల కోసం ఖర్చు చేశాం. కానీ, ఈ ప్రభుత్వం కేవలం బ్యాంకు రుణాలు తీసుకున్న 19 లక్షల మందికి మాత్రమే
బీమా వర్తింపజేసి మిగతా వారిని వదిలేసింది" అని జగన్ వివరించారు. ప్రభుత్వం ప్రీమియం చెల్లించడంలో విఫలమైనందున, నష్టపోయిన రైతులందరికీ బీమా మొత్తాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## 70వ ప్రజా దర్బార్... 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్

- మంత్రి నారా లోకేష్ 70వ రోజు ప్రజాదర్బార్ నిర్వహణ
- నాలుగు గంటల్లో సుమారు 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చి సమస్యలు తెలిపిన ప్రజలు
- వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ పలువురి ఆవేదన
- ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి పలు విజ్ఞప్తులు
- అందరికీ అండగా ఉంటానని హామీ



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం మరోసారి జనసంద్రంగా మారింది. మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు 4 వేల మందికి పైగా ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను ఓపికగా విన్నారు.ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్య తీవ్రతను

వివరాలు 2లో..

## భారత్ తదుపరి సూపర్ పవర్

### ఫిన్లాండ్ అధ్యక్షుడి ప్రశంసలు



- భారత్‌పై ప్రశంసలు కురిపించిన ఫిన్లాండ్ అధ్యక్షుడు
- అమెరికా, చైనాలతో పాటు భారత్ కూడా సూపర్ పవర్ అవుతుందని ధీమా
- భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాలని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

### పవన్ కల్యాణ్ కీలక ప్రకటన



- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

వివరాలు 2లో..



## ఈవీఎంలు గట్టిగా నొక్కండి... ఆ మోత ఇటలీ దాకా వినపడాలి

- బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
- లాలూ-రబ్రీ దేవిల పాలన 'జంగిల్ రాజ్' అంటూ అమిత్ షా తీవ్ర విమర్శ
- కొడుకులను ప్రధాని, సీఎం చేయాలని సోనియా, లాలూ చూస్తున్నారని ఎద్దేవా
- ఎన్డీఏ అధికారంలోకి వస్తే మూతపడిన చక్కెర మిల్లులు తెరిపిస్తామని హామీ
- జీవికా దీదీలకు అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని భరోసా
- బీహార్‌లో శాంతిభద్రతలను ఎన్డీఏనే కాపాడిందని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**బీహార్‌లో మళ్లీ 'జంగిల్ రాజ్' (అరాచక పాలన)ను ప్రజలు కోరుకోవడం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిల పాలనలో రాష్ట్రం అరాచకంగా మారిందని, ఆ చీకటి రోజులను ఎవరూ

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

### ఏపీ మాజీ మంత్రి తమ్ముడిని గన్‌తో బెదిరించిన తెలంగాణ మాజీ ఎమ్మెల్యే తనయుడు!

- కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్, నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య గొడవ
- కేఈ ప్రభాకర్ కుమార్తెకు నందీశ్వర్ గౌడ్ కుమారుడితో 14 ఏళ్ల క్రితం పెళ్లి
- విభేదాలు రావడంతో వేర్వేరుగా ఉంటున్న భార్యాభర్తలు
- ఒక ఫ్లాట్ విషయంలో ప్రభాకర్, అల్లుడు అభిషేక్ గౌడ్ మధ్య గొడవ

వివరాలు 2లో..



## టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన కొలికపూడి

- ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి వివాదంపై టీడీపీ క్రమశిక్షణ కమిటీ విచారణ
- కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే కొలికపూడి
- త్వరలోనే కమిటీ ముందుకు రానున్న ఎంపీ కేశినేని చిన్ని
- టికెట్ కోసం రూ.5 కోట్లు తీసుకున్నారంటూ కొలికపూడి ఆరోపణలు
- ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కేశినేని చిన్ని
- అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య చెలరేగిన వివాదం క్రమశిక్షణ కమిటీ ముందుకు చేరింది. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో క్రమశిక్షణ కమిటీ విచారణ చేపట్టింది. ఈ విచారణకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరై,

వివరాలు 2లో..



## అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?

### మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

- రైతుల పేరుతో వైసీపీ డ్రామాలు చేస్తోందన్న మంత్రి అచ్చెన్నాయుడు
- అవినాశ్ రెడ్డికి రైతులపై ఆకస్మిక ప్రేమ ఎందుకని నిలదీత
- ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు
- వైసీపీ హయాంలో ఉల్లి రైతులకు దక్కింది కేవలం రూ.75 లక్షలేనని అచ్చెన్న విమర్శ
- గత ఐదేళ్లుగా రైతుల సమస్యలు అవినాశ్ రెడ్డికి కనిపించలేదా అని ప్రశ్న
- చంద్రబాబును విమర్శించే అర్హత అవినాశ్ రెడ్డికి లేదని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**రైతుల పేరు చెప్పి వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారని, రాజకీ య లబ్ధి పొందాలని చూస్తున్నారని రాష్ట్ర వ్యవసా య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తీవ్రంగా

వివరాలు 2లో..



## డ్రగ్స్ దందాలో డాక్టర్.. ఇంట్లోనే దుకాణం పెట్టిన హైదరాబాద్ వైద్యుడు



- సోదాల్లో రూ.3 లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత
- ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పిస్తున్న ముఠా
- డాక్టర్ నివాసం అడ్డాగా మార్చుకుని అమ్మకాలు

**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్ లోని ముషీరాబాద్ లో ఓ డాక్టర్ డ్రగ్స్ దందా బయటపడింది. ఆయన నివాసంలో లక్షల విలువ చేసే డ్రగ్స్ దొరికాయని ఎక్సైజ్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ ఏఐ ఐడియా.. చంద్రబాబును మించిపోయిన డిప్యూటీ సీఎం!

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును అనుసరిస్తూ ఆయనను మించిపోయేలా నిర్ణయాలు తీసుకుంటూ పాలనలో తనదైన ముద్రవేస్తున్నారు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. చంద్రబాబు నుంచి పాలన మెలకువలు తెలుసుకునేందుకు గతంలో ఎక్కువ సమయం కేటాయించిన పవన్.. ఇప్పుడు పాలనలో సరికొత్త ప్రయోగాలకు దిగుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కువగా వాడే టెక్నాలజీని పవన్ కూడా తన శాఖల్లో సమర్ధంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా అడవి ఏనుగుల సమస్య పరిష్కారానికి ఏఐ టెక్నాలజీ వాడాలని పవన్ నిర్ణయించడం, ఆ నిర్ణయంతో దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యకు సులువైన మార్గం కనుగొన్నట్లు అయిందని అంటున్నారు.ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న పవన్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలతోపాటు అటవీశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. స్వతహాగా పర్యావరణ ప్రేమికుడు అయిన పవన్ అటవీ సంరక్షణకు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇదే సమయంలో అడవులు, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యమిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు ప్రాణసంకటంగా మారిన అడవి ఏనుగుల సమస్యకు పవన్ సరికొత్త పరిష్కారం కనుగొన్నారు.చిత్తూరుతోపాటు పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో గజరాజుల సమస్య కొన్నేళ్లుగా వేధిస్తోంది. సమీప అడవుల నుంచి గ్రామాల్లోకి వస్తున్న ఏనుగులు.. ప్రజల ప్రాణాలను హరించడంతోపాటు వందల ఎకరాల్లో పంటలను నాశనం చేస్తున్నాయి. గుంపులుగా గ్రామాల మీద దాడి చేస్తున్న ఏనుగులను నియంత్రించడం ప్రభుత్వాలకు సవాల్ గా మారింది. ఈ పరిస్థితుల్లో సంబంధిత మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్.. ఎవరూ చేయని విధంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి 4 శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను రాష్ట్రానికి తీసుకువచ్చారు. ఇవి ఏనుగుల గుంపు గ్రామాల మీద దాడికి దిగితే వాటిని తిరిగి అడవుల్లో పంపేందుకు ఉపయోగపడుతున్నాయి. అయితే విస్తారమైన అటవీ ప్రాంతం ఉండగా, నాలుగు ఏనుగులను అటు ఇటు తిప్పడం ఇబ్బందికరంగా మారింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లు స్మార్టుగా ఆలోచించిన పవన్.. ఏఐ టెక్నాలజీతో ఏనుగులను నియంత్రించే విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ టెక్నాలజీ ద్వారా ఏనుగులు గ్రామాల సమీపానికి వస్తే గన్ షాట్ శబ్దాలు చేయడం ద్వారా అవి వెనక్కి తగ్గుతున్నాయి. సోలార్ ప్యానెళ్ల ఆధారంగా పనిచేస్తున్న ఈ ఏఐ టెక్నాలజీ అద్భుతంగా పనిచేస్తోందని ఓ వీడియో ద్వారా వెల్లడైంది. ఓ ఏనుగు పంట పొలాల్లోకి దిగితే, దాని రాకను పసిగట్టిన ఏఐ కెమెరా తుపాకీ శబ్దాలను చేస్తుంది. పేలుడు శబ్దం విన్న ఏనుగు పారిపోతున్నట్లు ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వినూత్న ఆలోచన అంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అదే సమయంలో గ్రామస్థులు కూడా ఏనుగులు తరిమేందుకు ఈ పద్ధతి బాగుందని అభినందిస్తున్నారు. దీంతో ఈ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని పవన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. అదేవిధంగా ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు సైతం అడిగి తెలుసుకుంటున్నాయి. అడవి ఏనుగులతో ఏపీతోపాటు ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

# భారత్ తదుపరి సూపర్ పవర్

ప్రపంచ రాజకీయాల్లో భారత్ ప్రాముఖ్యత అంతకంతకూ పెరుగుతోన్న వేళ, ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, చైనాల తర్వాత ప్రపంచంలో తదుపరి సూపర్ పవర్‌గా భారత్ నిలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. అదే సమయంలో, ఇంతటి ప్రాధాన్యత కలిగిన భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (%ఖచీూజ%)లో శాశ్వత సభ్యత్వం లేకపోవడం సరికాదని స్పష్టం చేశారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, తాను భారత్‌కు గొప్ప అభిమానినని పేర్కొన్నారు. విదేశీ వ్యవహారాల్లో భారత్ అనుసరిస్తున్న స్వతంత్ర విధానాలను ఆయన ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితిలో భారత్ వంటి దేశాల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని స్టబ్ అభిప్రాయపడ్డారు.
భద్రతా మండలిని సంస్కరించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గతంలో రెండుసార్లు ఐరాస జనరల్ అసెంబ్లీలో తాను ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు గుర్తుచేశారు. మండలిలో సభ్య దేశాల సంఖ్యను పెంచాలని సూచించారు. ఆసియా నుంచి ఇద్దరు, ఆఫ్రికా నుంచి ఇద్దరు, లాటిన్ అమెరికా నుంచి ఒక సభ్య దేశానికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన తన ప్రతిపాదనను వివరించారు.ప్రస్తుత భద్రతా మండలి నిర్మాణం సమకాలీన వాస్తవాలకు అద్దం పట్టడం లేదని ఆయన అన్నారు. "భారత్ వంటి దేశాలకు శాశ్వత సభ్యత్వం లేకపోతే, ఆ సంస్థ మరింత బలహీనపడుతుంది" అని అలెగ్జాండర్ స్టబ్ స్పష్టం చేశారు.

# ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం 'స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (సాస్కీ) పథకం కింద రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్టు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి పలు దశల్లో నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం..

### ఏపీ మాజీ మంత్రి తమ్ముడిని గన్‌తో బెదిరించిన తెలంగాణ మాజీ ఎమ్మెల్యే తనయుడు!

హైదరాబాద్ నగరంలోని మణికొండ పంచవటి కాలనీలో కాల్పుల కలకలం రేగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య ఈ వివాదం చోటు చేసుకున్నట్లు సమాచారం.కేఈ ప్రభాకర్ కుమార్తెకు, నందీశ్వర్ గౌడ్ పెద్ద కుమారుడు అభిషేక్ గౌడ్‌కు వివాహం జరిగింది. కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు కొనసాగుతుండటంతో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తెకు కట్నంగా ఇచ్చిన ఫ్లాట్‌ను ఖాళీ చేయాలని అల్లుడు అభిషేక్ గౌడ్?పై కేఈ ప్రభాకర్ ఒత్తిడి తెచ్చారు. ఆ సమయంలో అభిషేక్ గౌడ్ తన వద్ద ఉన్న తుపాకీతో ప్రభాకర్‌ను బెదిరించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం.గత కొంతకాలంగా వీరి మధ్య వివాదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. తనను అభిషేక్ గౌడ్ బెదిరిస్తున్నాడని అక్టోబర్ 25నే రాయదుర్గం పోలీసులకు కేఈ ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. దీంతో అభిషేక్ గౌడ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కాల్పులు చోటు చేసుకోవడం గమనార్హం.
ఈ ఘటనపై రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ, ఏపీకి చెందిన నాయకుడి కుమార్తె, తెలంగాణకు చెందిన నాయకుడి కుమారుడి మధ్య వివాదం తలెత్తిందని, వారికి 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వ్యక్తిగత కారణాల వల్ల ఒక సంవత్సరం నుంచి వేర్వేరుగా జీవిస్తున్నారని తెలిపారు. గత నెల 25న పంచవటి కాలనీలోని ఆస్తి విషయంలో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# 70వ ప్రజా దర్బార్... 4 వేల మందిని కలిసిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

బట్టి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని, అందరికీ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వారిలో అధికశాతం మంది గత వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను, అన్యాయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**వైసీపీ పాలనలో అన్యాయం జరిగిందంటూ ఫిర్యాదులు**

గత ప్రభుత్వంలో తమపై అక్రమ కేసులు బనాయించారని, ఆస్తులు లాక్కున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త దనపాన హరికృష్ణ మంత్రి లోకేశ్ కు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన మెరిగల రవిబాబు, తన వారసత్వ భూమిని వైసీపీ కార్యకర్త కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, పోలీసులు స్పందించడం లేదని వాపోయారు. టీడీపీ సానుభూతిపరుడిననే కారణంతో అతిథి అధ్యాపకుడి ఉద్యోగం నుంచి తొలగించారని కర్నూలు జిల్లాకు చెందిన ఉలిద్ర రవి మంత్రికి తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

**ఉద్యోగ, కార్మిక సంఘాల వినతులు**

రాష్ట్రవ్యాప్తంగా పలు ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ (మేల్) పోస్టులను భర్తీ చేయాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ కోరింది. ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సేవలను క్రమబద్ధీకరించి, వేతన సవరణ చేయాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

**స్థానిక సమస్యలపైనా వెల్లువెత్తిన విజ్ఞప్తులు**

నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గూడెంలలో కొత్త పాఠశాలలు మంజూరు చేయాలని గిరిజన సంఘం ప్రతినిధులు కోరారు. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికులు విన్నవించారు. విజయవాడ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గరిమెళ్ల అనిల్ కుమార్ ఫిర్యాదు చేశారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తనకు సీఎం సహాయ నిధి ద్వారా వైద్యసాయం అందించాలని చిత్తూరుకు చెందిన ప్రకాశ్ బాబు కోరారు. వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

# టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చిన కొలికపూడి

- మొదటి పేజి తరువాయి

సుమారు నాలుగు గంటల పాటు కమిటీ సభ్యులకు తన వాదనను లిఖితపూర్వకంగా వివరించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎంపీ కేశినేని చిన్ని కూడా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వనున్నారు.

**వివాదానికి దారితీసిన ఆరోపణలు**

గత ఎన్నికల్లో తిరువూరు ఎమ్మెల్యే టికెట్ కోసం తన నుంచి కేశినేని చిన్ని రూ.5 కోట్లు డిమాండ్ చేసి తీసుకున్నారంటూ కొలికపూడి శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్లను కూడా ఆయన తన వాట్సాప్ స్టేటస్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్టులు పార్టీలో పెద్ద దుమారం రేపాయి.

**ఘాటుగా స్పందించిన కేశినేని చిన్ని**

కొలికపూడి ఆరోపణలపై ఎంపీ కేశినేని చిన్ని తీవ్రంగా స్పందించారు. తనపై ఎవరు పడితే వారు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరని, తన క్యారెక్టర్ వేరని ఘాటుగా సమాధానమిచ్చారు. "పొద్దున్నే దేవినేని అవినాష్‌లా, మధ్యాహ్నం పేర్ని నానిలా, సాయంత్రం కేశినేని నానిలా ఉండే వ్యక్తిని కాదు," అంటూ వ్యాఖ్యానించారు. 12 నెలల పాటు తనను దేవుడని పొగిడిన కొలికపూడి, ఇప్పుడు దెయ్యం అని ఎందుకు అంటున్నారో ఆయనే చెప్పాలని ఎద్దేవా చేశారు. ఆయన అపరిపక్వతతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టం చేశారు.

**రంగంలోకి అధిష్ఠానం**

ఇద్దరు కీలక నేతలు బహిరంగంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పార్టీ ఐక్యతకు భంగం కలిగిస్తుందని భావించిన టీడీపీ అధినేత చంద్రబాబు, ఈ వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాలతోనే పల్లా శ్రీనివాసరావు, కొనకళ్ల నారాయణరావు, వర్ల రామయ్య, ఎంఏ షరీఫ్, పంచుమర్తి అనురాధ వంటి సీనియర్ నేతలతో కూడిన క్రమశిక్షణ కమిటీ విచారణ ప్రారంభించింది. కమిటీ తన నివేదికను త్వరలోనే చంద్రబాబుకు సమర్పించనుంది. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘనను సహించేది లేదని స్పష్టం చేస్తున్న అధినాయకత్వం, ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# డ్రగ్స్ దందాలో డాక్టర్..

## ఇంట్లోనే దుకాణం పెట్టిన హైదరాబాద్ వైద్యుడు

- మొదటి పేజి తరువాయి

అధికారులు తెలిపారు. ఈ డాక్టర్ నివాసాన్ని ఓ ముఠా ఉపయోగించుకుంటోందని, డ్రగ్స్ దాచేందుకు, అమ్మకాలకు ఆయన నివాసాన్ని కేంద్రంగా వాడుకుంటోందని చెప్పారు. వివరాల్లోకి వెళితే.. ముషీరాబాద్ లోని ఓ ఇంట్లో డ్రగ్స్ వ్యాపారం జరుగుతోందనే సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. జాన్ పాల్ అనే వైద్యుడు అందులో అద్దెకు ఉంటున్నాడని గుర్తించారు.
సోదాల్లో రూ.3 లక్షల విలువ చేసే ఓజీకుష్, ఎండీఎంఏ, కొకైన్, హాష్ఆయిల్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీంతో జాన్‌పాల్ ను అదుపులోకి తీసుకుని విచారించగా.. ప్రమోద్, సందీప్,
శరత్ ఓ ముఠాగా ఏర్పడి డ్రగ్స్ దందా చేస్తున్నారని బయటపడిందని తెలిపారు. ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి గుట్టుగా అమ్ముతున్నారని, ఇందుకు జాన్ పాల్ సహకరిస్తున్నాడని పేర్కొన్నారు. డ్రగ్స్ ను అమ్మినందుకు జాన్ పాల్ కు కొంత ఉచితంగా ఇస్తున్నారని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

### ఈవీఎంలు గట్టిగా నొక్కండి...

# ఆ మోత ఇటలీ దాకా వినపడాలి

- మొదటి పేజి తరువాయి

మర్చిపోలేరని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పశ్చిమ చంపారన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. "నవంబర్ 6, 11 తేదీల్లో ఈవీఎం బటన్‌ను ఎంత గట్టిగా నొక్కాలంటే, ఆ మోత ఇటలీలో ప్రతిధ్వనించాలి" అంటూ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు.1990లు, 2000ల ప్రారంభంలో రాష్ట్రంలో నేరాలు, అరాచకాలు పెరిగిపోయాయని గుర్తుచేసిన అమిత్ షా, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. లాలూ-రబ్రీ హయాంలోనే రాష్ట్రంలోని అనేక చక్కెర మిల్లులు మూతపడ్డాయని ఆరోపించారు. మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే, మూతపడిన అన్ని మిల్లులను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.
సోనియా గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లను లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. "ఒక నాయకురాలు తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలని చూస్తుంటే, మరో నాయకుడు తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని ఆరాటపడుతున్నారు. కానీ ఢిల్లీలో గానీ, పాట్నాలో గానీ కుర్చీలు ఖాళీగా లేవని వారు గుర్తుంచుకోవాలి" అని ఆయన ఎద్దేవా చేశారు.రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ, 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రత విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటోందని, ఆర్టికల్ 370 రద్దు కూడా అందులో భాగమేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కొందరు నేర చరితులను వెనకేసుకొస్తున్నాయని, అలాంటి శక్తులను ఓటర్లు తిరస్కరించాలని కోరారు. 'జీవికా దీదీ'ల (మహిళా స్వయం సహాయక బృందాలు) విషయంలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారు ప్రభుత్వానికి ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, ప్రతి జీవికా దీదీకి అదనంగా రూ. 2 లక్షలు అందిస్తామని ప్రకటించారు.
సిక్తా అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్డీఏ అభ్యర్థి సమృద్ధ్ వర్మకు మద్దతుగా అమిత్ షా ఈ ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రంతో తొలి దశ ఎన్నికల ప్రచారం ముగియనుండగా, నవంబర్ 6న పోలింగ్ జరగనుంది.

# అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?

- మొదటి పేజి తరువాయి

విమర్శించారు. కడప జిల్లాలో రైతుల సమస్యలు పట్టించుకోని వైఎస్ అవినాశ్ రెడ్డికి ఇప్పుడు రైతులపై ఆకస్మికంగా ప్రేమ పుట్టుకురావడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఉల్లి రైతులను ఆదుకునేందుకు చారిత్రక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50,000 చొప్పున నష్టపరిహారం అందిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రూ.104.57 కోట్ల లబ్ధి చేకూరుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు పడిన ఇబ్బందులను అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. "2020లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉల్లి ధరలు పడిపోతే క్వింటాకు కేవలం రూ.770 మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, వారికి ఇచ్చింది కేవలం రూ.75 లక్షలు మాత్రమే. ఈ విషయం అవినాశ్ రెడ్డి గుర్తుంచుకోవాలి" అని ఆయన అన్నారు.అంతకుముందు టీడీపీ హయాంలో ఉల్లి ధరలు తగ్గినప్పుడు, క్వింటాకు రూ.1200 వెచ్చించి కర్నూలు మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా రూ.17.22 కోట్ల విలువైన పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని తెలిపారు. "గత ఐదేళ్లుగా రైతుల సమస్యలు మీ కంటికి కనిపించలేదా? ఎన్నికలు, విపత్తులు వచ్చినప్పుడే వైసీపీ నేతలకు రైతులు గుర్తుకొస్తారా? ఐదేళ్లపాటు అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకున్నారా?" అని అచ్చెన్నాయుడు ఘాటుగా ప్రశ్నించారు. రైతుల నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో ఉండటానికి గత ప్రభుత్వ గందరగోళ విధానాలే కారణమని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత అవినాశ్ రెడ్డికి లేదని అచ్చెన్నాయుడు తేల్చిచెప్పారు.

## పత్తి కొనుగోలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 04 :** పత్తి కొనుగోలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పరిధిలో నగర శివార్లలో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ స్పందించి స్లాట్ బుకింగ్ లో వస్తున్న సాంకేతిక సమస్యలు, తేమ శాతం వంటి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.పత్తి తేమశాతం మాయిశ్చరైజేషన్) 20 శాతం వరకు సీసీఐ కొనుగోలు చేయాలని ఇప్పటికే లేఖ రాశాం. ప్రస్తుతం 12% వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. 13% నుండి 14% తేమ ఉన్న పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని సూచించాం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## 411 మంది గిరిజన కుటుంబాలకు నూతన ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ మంజూరు

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు,పెన్ పవర్ నవంబర్ 4 :** జిల్లాలో 411 మంది గిరిజన కుటుంబాలకు నూతన ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయుచున్నాము అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం సమయంలో స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దీపం-2 పథకం PMUY కింద ఎల్పిజి కనెక్షన్లను పొందడానికి కావలసిన అర్హతలు మరియు లబ్ధిదారులు అవగాహన కార్యక్రమాలపై సంబంధిత ఆర్డీవోలతో, ఎమ్మార్వోలతో, డిప్యూటీ తాహసిల్దార్లతో, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సివిల్ సప్లై అధికారి శంకరన్, సివిల్ సప్లై మేనేజర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరు కూడా గ్యాస్ కనెక్షన్ లేకుండా ఉండకూడదు మరియు గిరిజన కుటుంబాలలో ప్రతి ఒక్క కుటుంబం గ్యాస్ ఉండే విధంగా చూడాలని రెవిన్యూ అధికారులు ఆదేశించారు. రెవిన్యూ శాఖ అధికారులు ఎస్టీ కాలనీలలో ప్రతి ఇల్లును సందర్శించి గ్యాస్ కనెక్షన్ ఉన్నదా లేనిదా రీ వెరిఫికేషన్ ద్వారా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. PMUY కనెక్షన్ కు అర్హత పొందాలంటే దరఖాస్తుదారు ఉన్న ఇంటిలోని ఏ ఇతర కుటుంబ సభ్యుని పేరు మీద కూడా ఏ చమురు మార్కెటింగ్ కంపెనీ నుండి వేరే ఎల్పిజి కనెక్షన్ ఉండకూడదు. దరఖాస్తుదారు మాత్రం గ్యాస్ ఏజెన్సీలో వేలిముద్ర ద్వారా kyc చేయవలెను మరియు ఇతర కుటుంబ సభ్యులకు సంబంధించి ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు సమర్పించవలెను. కేంద్ర ప్రభుత్వం వారు మొత్తం 25 లక్షల ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లుకనె 2025-26 ఆర్థిక సంవత్సరానికి అందజేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు, డెలివరీ ఏ ఇంటికి తరువాయి 4లో..




## ఘనంగా పెద్ద దర్గా ఉత్సవాలు ప్రారంభం

**వైయస్సార్ కడప పెన్ పవర్ నవంబర్ 4 :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 5.11.2025 తేదీన రాత్రి 9 గంటలకు గంధ మహోత్సవం జరుగును.

అనంతరం రాత్రి 10 గంటలకు గొప్ప ఖవాలీ కార్యక్రమం జరుగును.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల వారు అన్ని ఏర్పాట్లు చేశారు ఇప్పటికే ఉరుసుకు సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాయి. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి దర్గాను సందర్శించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. పెద్ద దర్గా ఉరుసు నేపథ్యంలో నగరమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. వచ్చే భక్తుల కోసం పీఠాధిపతి ఆధ్వర్యంలో ఉచిత వసతి భోజన వసతి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది.

## ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు పేద విద్యార్థులకు వరం

### ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ




**అనంతపురం పెన్ పవర్, అక్టోబర్ 04 :** అనంతపురం పట్టణం లోని కెఎస్ఆర్ బాలికల జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాలలో ఎంపీ నిధులు కింద ఇచ్చిన మాట ప్రకారం నిలుపుకొని, అతి తక్కువ సమయం లోనే పేద విద్యార్థులకు మంచినీటి వసతిని అందించాలని 1,800 మంది విద్యార్థుల కోరిక మేరకు, శనివారం 5 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు పేద విద్యార్థులకు వరం లాంటిదన్నారు. మంచి నీటిని ఉపయోగించుకొని సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నటువంటి విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది లేకుండా మంచినీటిని తాగడానికి, పేద విద్యార్థులకు అందుబాటులో తీసుకొని వచ్చామన్నారు.. పిల్లలందరూ చక్కగా చదువుకొని వారి భవిష్యత్తుకు చక్కటి మార్గం వేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు చక్కటి చదువులు నేర్పించి ఉన్నత శిఖరాలకు ఎదిగేటట్లు చేయాలన్నారు.

ఈ సంవత్సరంలో మొదటి స్థానంలో నిలవాలని తెలియజేశారు. పేద విద్యార్థులకు మంచి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. అంబికా ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మన తలరాతలు మార్చుకోవడానికి విద్య ఒక్కటే మార్గమన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తమ మంచి ప్రవర్తనతో సమాజానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఇంటర్ విద్యార్థులకు శానిటేషన్ పాడ్స్ కు సంబంధించిన మిషన్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. కంప్యూటర్ ల్యాబ్స్ మరియు అదనపు గదులు ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కళాశాల విద్యార్థుల సేఫ్టీ కొరకు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని, తగు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ప్రభుత్వ అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుని చదువుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నాగరత్నం, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఇంజనీర్, ఉపాధ్యాయులు, రైల్వే డిఆర్సి మెంబర్ శివప్రసాద్, హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్య రామ్, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 8న కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనసదాస జయంతోత్సవాలు


– పాల్గొననున్న రాష్ట్ర ఐటీ&విద్యాశాఖ మంత్రి



**అనంతపురం, పెన్ పవర్ నవంబర్ 04 :** ఈనెల 8వ తేదీన కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనసదాస 538వ జయంతోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండగా, ఇందుకు సంబంధించి మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని కంబదూరు బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులు పరిశీలించారు. శ్రీ భక్త కనసదాస జయంతోత్సవాల కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ&విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్, తదితరులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని కంబదూరు బైపాస్ రోడ్డు వద్ద శ్రీ భక్త కనసదాస 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరణ చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎస్పీ, తదితరులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ శ్రీ భక్త కనసదాస జయంతోత్సవాల కార్యక్రమం నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సజావుగా చేపట్టాలన్నారు. లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. 30 నుంచి 40 వేల మంది పాల్గొనేలా సభా ప్రాంగణం ఏర్పాటు, పార్కింగ్ ప్రాంతం గుర్తించడం, సభలోకి ప్రజల ఎంట్రీ, ఎగ్జిట్ జాగ్రత్తగా చేపట్టడం లాంటి అన్ని ఏర్పాట్లు స్పష్టంగా చూసుకోవాలన్నారు. డయాస్ మీద మినిట్ టు మినిట్ తయారు చేయాలని బిసి సంక్షేమ శాఖ డిడిని ఆదేశించారు. సర్వేయర్తో అవసరమైన ప్రాంతాల గుర్తింపు చేపట్టాలన్నారు. ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి మాట్లాడుతూ అవసరమైన చోట బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ కంబదూరు సర్కిల్ లో స్థలాభావం ఇబ్బంది లేదని, అవసరమైతే మరింత పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సభ స్థలి వద్ద లోపల, బయట బ్యారికేడింగ్ చేయడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, ఆర్డీఓ వసంతబాబు, డిఎస్పీ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, తహసీల్దార్ భాస్కర్, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ తోడ్పాటుతో

## అనంత వ్యవసాయం అభివృద్ధి : కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం పెన్ పవర్, నవంబర్ 3 :** జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ స్థాయివరకు ప్రకృతి వ్యవసాయంను విస్తరింప చేయాలని అలాగే జాతీయ ప్రకృతివ్యవసాయ మిషన్ తోడ్పాటుతో అనంత వ్యవసాయ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. మంగళవారం ఉదయం అనంతపురంలోని జిల్లా ప్రాజెక్ట్ ఆఫీస్, రైతు సాధికార సంస్థ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్లో భాగంగా ఈనెల 3 నుండి 7 వరకు ఐదురోజులపాటు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 11 మండలాల నుంచి మహిళా స్వయం సహాయక బృందాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ దేశ ప్రధాని మరియు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ప్రకృతి వ్యవసాయాన్ని అనేక విధాలుగా ప్రోత్సహిస్తూ రైతులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా గ్రామాలను గుర్తించి అక్కడ ఉన్న రైతులతో ప్రకృతి వ్యవసాయం మొదలుపెట్టే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతు సాధికారసంస్థ ద్వారా అన్ని జిల్లాలలో శిక్షణ కార్యక్రమాలుజరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాలలో స్వయం సహాయక బృందాల ద్వారా 173 మంది వ్యవసాయ కార్యకర్తలు (టి-ఐసిఆర్పి) ఎంపిక చేసి ఐదు బ్యాచుల వారిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళ రైతులతో మాట్లాడి వారికి ప్రకృతి వ్యవసాయంలో ఉన్న అనుభవాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతివ్యవసాయాన్ని మరింత విస్తరించడానికి దీనికి ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకంఇతరప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని కలెక్టర్ సూచించారు. పండించే పంటల వల్ల కలిగే ప్రయోజనాల పై క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రతి సీజన్లోనూ ఎరువుల డిమాండ్ ఉంటుందని అటువంటి సమయంలో రైతులు ఎరువులపై ఆధార పడాల్సిస్తున్నం దున ప్రత్యామ్నాయంగా కేవలం ప్రకృతి వ్యవసాయమే అని తెలిపారు. రసాయనిక ఎరువులపై ఆధారపడిన రైతులను ప్రకృతి వ్యవసాయ వైపు మళ్ళించడం సులభతరం కానప్పటికీ ఈ శిక్షణ అనంతరం గ్రామా లకు వెళ్లి రైతులకు ప్రకృతివ్యవసాయంలో అనుసరించే విధానాల వల్ల భూమి లో సారం పంట దిగుబడును పెరుగుతాయని అంతేగాక రైతుకు ఆదాయం పెరుగు తుందనీ వారిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రసాయన మందులు, ఎరువులు లేని ఆహార ఉత్పత్తులను తీసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాబోయే 5 నుంచి 6 సంవత్సరాలలో ప్రతి రైతు పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు.

దీనికి శిక్షణలో పాల్గొన్న వారందరూ కారకులు కావాలన్నారు. వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు ఆదాయం పెరగడం వలన అనంత పురం లాంటి కరవు జిల్లా మంచి స్థాయికి అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. డ్వామా, ఉద్యాన, పట్టు పరిశ్రమ మరియు పశుసంవర్ధక శాఖల తో కలిసి వారిసమన్వయంతో ప్రకృతి వ్యవసాయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు, కూరగాయలతో పాటు అన్ని రకాలపంటలు సాగు చేయాలని జిల్లాలోని 578 పంచాయతీలలో 210 క్లస్టర్లలో ప్రకృతివ్యవసాయాన్ని వీలైనంతగా విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఎం లక్ష్మనాయక్, ప్రోగ్రామ్ మేనేజర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### డిసెంబర్ నాటికి అన్ని మండలాల్లో

## కిచెన్ షెడ్స్ నిర్వహణలోకి రావాలి

– జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప,పెన్ పవర్ నవంబర్ 4 :** జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి డిసెంబర్ నాటికి అన్ని మండలాల్లో అమలు లోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ భవన తరువాయి 4లో..


## రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం,పెన్ పవర్ నవంబర్ 4 :** ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అనంతపురం ఆర్డిటి స్టేడియంలో జరగనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. మంగళవారం ఆర్డిటి క్రీడా గ్రామంలో వివిధ శాఖల అధికారులతో రెవెన్యూ క్రీడల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, డిఆర్ఓ మలోల, ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ సంఘం అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకట రాజేష్, జిల్లా అధ్యక్షులు ఆర్యన్ దివాకర రావు, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ ,సత్య సాయి జిల్లా అధ్యక్షులు మధు నాయక్, ప్రధాన కార్యదర్శి మైనుద్దీన్, జిల్లా రెవెన్యూ క్రీడల్లో మరియు సాంస్కృతిక సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి , మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన పనులను తెలుసుకొని నేటి సాయంత్రంలోగా అన్ని పనులను సంబంధిత శాఖ అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీటి వసతి భోజన సౌకర్యాలు నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య పనులు, ప్రోటోకాల్, పోలీసు భద్రత, ట్రాఫిక్ మళ్లింపులు వివిధ జిల్లాల నుంచి వచ్చే వారికి రాత్రి బస సౌకర్యం తదితర అంశాలపై సమీక్షిస్తూ పలు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తొలిసారి రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం ప్రధాన కేంద్రంలో ఉన్న ఆర్డిటి మైదానంలో పెద్ద ఎత్తున రెవెన్యూ క్రీడలు కార్యక్రమం నిర్వహణ చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు మంచి వసతి, భోజనం ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. క్రీడల నిర్వహణ ఏర్పాట్లలో అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఎలాంటి లోటు పాటుకు తావివ్వకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉమ్మడి జిల్లాల అధికారులు సమన్వయంతోబాధ్యతయుతంగా పనిచేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని 108 అంబులెన్స్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొనేందుకు వస్తున్న ఉద్యోగులకు రవాణా సదుపాయం కల్పించాలని రమణ శాఖ అధికారిని ఆదేశించారు. మున్సిపల్, పంచాయితీ, అగ్నిమాపక విపత్తు నిర్వహణశాఖ, జిల్లా క్రీడా సాధికారత సంస్థ తదితర శాఖల ద్వారా పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు డిఆర్ఓల సూచనలనుపాటిస్తూపనులను పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లా అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీసీఎల్ఏ జయలక్ష్మి తో పాటు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ , ఉమ్మడి జిల్లా మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులను కూడా ఈ కార్యక్రమాలకుఆహ్వానించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా శాఖలో సంపూర్ణ సహకారాలతో కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం సభా వేదిక, క్రీడల నిర్వహణల మైదానాలు, ఉద్యోగ క్రీడాకారుల వసతి భోజన సదుపాయాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

## 10న సి.పి. బ్రౌన్ 227వ జయంతి వేడుకలు



**కడప పెన్ పవర్ నవంబర్ 4 :** యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నవంబర్, 10వ తేదీ ఉదయం 10 గం?లకు 'సి.పి.బ్రౌన్ 227వ జయంతి' వేడుకల్ని ఘనంగా నిర్వహించనున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లం కొండ రాజశేఖర్ వెల్లడించారు. సి.పి.బ్రౌన్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వ హించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక సాహిత్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం భాషాశాస్త్ర శాఖ విశ్రాంత ఆచార్యులు పరిమి రామ నరసింహం హాజరై 'తెలుగు భాష ఔన్నత్యం' అంశంపై ప్రసంగం చేస్తారని తెలిపారు. బ్రౌన్ స్మారక గ్రంథాలయానికి సేవలందించిన, గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరించిన వారిని ప్రత్యేకంగా గౌరవించనున్నామన్నారు.

## అమీన్పీర్ దర్గాలో ఏర్పాట్లును పరిశీలించిన కడప టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి







**కడప పెన్ పవర్ నవంబర్ 4 :** కడప నగరంలోని అమీన్ పీర్ దర్గాలో రేపటి నుండి ఐదు రోజుల పాటు జరుగనున్న ఉరుసు మహోత్సవం నేపథ్యంలో నిర్వహణ, భద్రత, ప్రజా సౌకర్యాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష కార్యక్రమంలో ప్రభుత్వ విప్&కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్, ఆరోగ్య, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్న ఈ సమీక్షలో, ఉరుసు మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొననున్న నేపథ్యంలో, అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా అమలు చేయాలని మాధవి రెడ్డి, శ్రీనివాసరెడ్డి సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రద్దీ, ట్రాఫిక్, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, భద్రతా ఏర్పాట్లను విభాగాల వారీగా సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## మాస్టర్‌తో ఉన్న అనుబంధం

– పెన్ పవర్ కృష్ణారెడ్డి





**కడప పెన్ పవర్ నవంబర్ 4 :** దాజీ మాస్టర్ గారు హార్ట్‌ఫుల్‌నెస్ మరియు సహజ్ మార్గ్ ఆధ్యాత్మిక సాధన సందర్భంలో మాస్టర్‌తో ఉన్న బంధం గురించి విస్తృతంగా మాట్లాడారు. ఈ అంశంపై ఆయన బోధనలు ప్రధానంగా ఈ క్రింది అంశాల చుట్టూ తిరుగుతాయి:

బంధం యొక్క స్వభావం ప్రేమ మరియు భక్తి (భక్తి): ఈ బంధాన్ని తరచుగా గాఢమైన, షరతులు లేని ప్రేమ మరియు భక్తితో కూడినదిగా వర్ణిస్తారు. మాస్టర్ పట్ల (లేదా దివ్యత్వం పట్ల) ప్రేమ అనేది ఆధ్యాత్మిక పురోగతికి మూల పునాది మరియు వేగవర్ధకమని దాజీ నొక్కి చెప్పారు.

**అంతర్గత మార్గదర్శి:**

ఆయన ఏమని నొక్కి చెబుతారంటే, నిజమైన మాస్టర్ అంటే హృదయంలో నివసించే అంతర్గత మార్గదర్శి లేదా దివ్య ఉనికియే. బాహ్య మాస్టర్ సాధకుడిని ఈ అంతర్గత వాస్తవానికి అనుసంధానించడానికి సహాయం చేస్తారు. సాధనలో ముందుకు సాగుతున్న కొద్దీ, దృష్టి ఈ అంతర్గత అనుబంధం వైపు మళ్లుతుంది ("లోపల ఉన్న మాస్టర్‌తో అనుసంధానం అవ్వండి").

**నిరంతర స్మరణ:**

సహజ్ మార్గంలో ఒక ముఖ్యమైన అభ్యాసం మాస్టర్‌ను నిరంతరం స్మరించుకోవడం. ఈ స్మరణ కేవలం భౌతిక ఉనికి కంటే మరింత శక్తివంతమైనదని మరియు సాధకునిపై జరుగుతున్న ఆధ్యాత్మిక పనికి సహాయపడుతుందని దాజీ చెపుతారు.

**మాస్టర్ పాత్ర**

**ఆధ్యాత్మిక కార్యం (ట్రాన్స్‌మిషన్):**

మాస్టర్ యొక్క ప్రాథమిక పాత్ర ప్రాణహుతి ఇవ్వడం. ఇది సాధకుని యొక్క హృదయం మరియు చైతన్యాన్ని శుద్ధి చేసి, శుభ్రపరిచే ఆధ్యాత్మిక శక్తి, ఇది లోతుగా పాతుకుపోయిన ముడులు మరియు సంస్కారాలను విప్పుతుంది.

**ప్రయాణంలో కీలక పాత్ర:**

ఆత్మను బంధించే "ఈ ముడులను విప్పడంలో", ఆధ్యాత్మిక ప్రయాణాన్ని సులభతరం చేయడంలో మాస్టర్ పాత్ర చాలా కీలకం అని దాయిజి పేర్కొన్నారు. సవాళ్లలో సహాయం: జీవితంలోని సవాళ్లను అంగీకరించడానికి మరియు అధిగమించడానికి మాస్టర్ సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన సాధకులకు హామీ ఇస్తారు.

**శిష్యుడి వంతు శరణాగతి:**

దాజీ శరణాగతి గురించి ఉపన్యాసాలు ఇచ్చారు, ఇందులో అహంకారాన్ని వదిలివేసి, ప్రక్రియను మరియు మాస్టర్ యొక్క మార్గదర్శకత్వాన్ని విశ్వసించడం ఉంటుంది.

**సాధన మరియు అనుభవం :**

ఆయన ప్రజలను "సంశయవాదులుగా ఉండండి. అభ్యాసాన్ని పరీక్షించండి. మీరే చూడండి" అని బలంగా ప్రోత్సహిస్తారు. ఈ బంధం గుడ్డి నమ్మకంపై ఆధారపడకుండా, హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం మరియు శుద్ధి (క్లీనింగ్) ద్వారా పొందిన అనుభవపూర్వక పరివర్తనపై ఆధారపడి ఉంటుంది.

**చెందిన భావన:**

శిష్యుడి యొక్క జీవిత లక్ష్యాన్ని ఉన్నత ఆధ్యాత్మిక లక్ష్యంతో సమలేఖనం చేసే, "మాస్టర్‌కు మరియు మిషన్‌కు చెందిన భావన"ను ఆయన నొక్కి చెబుతారు.

# ఉద్యోగుల ఆర్థిక భద్రతకు గ్రాట్యుటీ రక్షణాత్మక భరోసా

డా. ముచ్చుకోట సురేష్ బాబు, 9989988912



**అనంతపురం పెన్ పవర్ నవంబర్ 4 :** గ్రాట్యుటీ అనేది ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత లేదా సంస్థను విడిచిపెట్టిన తరువాత ఆర్థిక స్థిరత్వానికి అందించే ఒక ముఖ్యమైన ప్రయోజనం. ఇది కేవలం కృతజ్ఞతా చిహ్నం మాత్రమే కాదు, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలో, పదవీ విరమణ తర్వాత జీవన భద్రతలో కీలక పాత్ర పోషిస్తుంది. పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ చట్టం, 1972 ప్రకారం ఈ ప్రయోజనం అమలులో ఉంది. ఇది ఫ్యాక్టరీలు, గనులు, ఆయిల్ ఫీల్డులు, తోటలు, అలాగే ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థల ఉద్యోగులకు వర్తిస్తుంది. ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు, రాజీనామా చేసినప్పుడు లేదా మరణం లేదా అంగవైకల్యం కలిగినప్పుడు గ్రాట్యుటీ ఒక రక్షణాత్మక ఆర్థిక సహాయంగా పనిచేస్తుంది. గ్రాట్యుటీ అనేది యజమాని ఉద్యోగికి అందించే ఒకసారి చెల్లింపు, దీర్ఘకాలిక సేవకు గుర్తింపుగా ఇవ్వబడుతుంది. ప్రావిడెంట్ ఫండ్ లేదా పెన్షన్ లాంటి ఇతర ప్రయోజనాల్లో ఉద్యోగి కూడా వాటా కలిగి ఉంటే, గ్రాట్యుటీ మొత్తం యజమాని భరిస్తాడు. ఇది ఉద్యోగిపై ఉన్న నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీక గా పరిగణించ బడుతుంది. సాధారణంగా, ఉద్యోగి కనీసం ఐదు సంవత్సరాల నిరంతర సేవ పూర్తి చేయాలి. అయితే మరణం లేదా శాశ్వత అంగవైకల్యం వంటి సందర్భాల్లో ఈ షరతు వర్తించదు.ప్రైవేట్ రంగ ఉద్యోగుల కోసం గ్రాట్యుటీ గణన సూత్రం: గ్రాట్యుటీ = (చివరి వేతనం ఐ సేవ సంవత్సరాలు ఐ 15) / 26ఉదాహరణకు, ఉద్యోగి చివరి వేతనం ?50,000 కాగా, 10 సంవత్సరాల సేవ పూర్తి చేశాడనుకుంటే, అతనికి లభించే గ్రాట్యుటీ ?2,88,461 అవుతుంది. ప్రభుత్వ రంగంలో అయితే, సాధారణంగా ప్రతి పూర్తి చేసిన సేవా సంవత్సరానికి సగం నెల వేతనం ఆధారంగా లెక్కించబడుతుంది. ఈ పద్ధతి శాఖ లేదా ఉద్యోగి గ్రేడ్‌ను బట్టి మారుతుంది. గ్రాట్యుటీ పొందడానికి ఉద్యోగి కనీసం ఐదు సంవత్సరాల నిరంతర సేవ చేయాలి. సంస్థ కూడా గ్రాట్యుటీ చట్ట పరిధిలో ఉండాలి. ఉద్యోగి పదవీ విరమణ చేసినప్పుడు, రాజీనామా చేసినప్పుడు లేదా సేవా కాలం పూర్తి చేసిన తర్వాత మాత్రమే గ్రాట్యుటీ చెల్లించబడుతుంది. అయితే, దొంగతనం, మోసం లేదా అసభ్య ప్రవర్తన వంటి కారణాలతో ఉద్యోగం తొలగించబడితే గ్రాట్యుటీ చెల్లించబడదు. భారతదేశంలో గ్రాట్యుటీ చెల్లింపులకు పన్ను రాయితీలు కూడా లభిస్తాయి. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం మొత్తం గ్రాట్యుటీ మొత్తం పన్ను నుండి పూర్తిగా మినహాయింపు పొందుతుంది. ప్రైవేట్ రంగ ఉద్యోగుల కోసం ?20 లక్షల వరకు గ్రాట్యుటీ పన్ను రహితం. ఉద్యోగులు తమ పన్ను మరియు పదవీ విరమణ ప్రణాళికలో గ్రాట్యుటీని సమర్థవంతంగా ఉపయోగించేందుకు ఆర్థిక సలహా పొందడం మంచిది. గ్రాట్యుటీ మొత్తాన్ని నిర్ణయించే ప్రధాన అంశాలు ఉద్యోగి చేసిన సేవా కాలం మరియు చివరి వేతనం (ప్రాథమిక వేతనం, డియర్‌నెస్ అలవెన్స్ మొదలైనవి) ఆధారంగా ఉంటాయి. వృత్తి రంగం మరియు సంస్థ విధానాలు కూడా ప్రభావితం చేస్తాయి. కొన్ని సంస్థలు చట్టపరమైన కనిష్ట పరిమితికి మించి గ్రాట్యుటీ చెల్లించడం ద్వారా ఉద్యోగుల విశ్వాసాన్ని పెంపొందిస్తాయి. గ్రాట్యుటీ ఉద్యోగులకి పలు ప్రయోజనాలను అందిస్తుంది. పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రతను కల్పించడం, సంస్థతో దీర్ఘకాలిక అనుబంధానికి గుర్తింపుగా నిలవడం, పదవీ విరమణ ప్రణాళికలో భాగంగా పనిచేయడం, మరియు పన్ను మినహాయింపులతో ఆర్థిక భారాన్ని తగ్గించడం వంటి ముఖ్య ప్రయోజనాలు ఉన్నాయి. క్లుప్తంగా చెప్పాలంటే, గ్రాట్యుటీ కేవలం చట్టపరమైన చెల్లింపు మాత్రమే కాదు ‚ అది యజమాని మరియు ఉద్యోగి మధ్య నమ్మకానికి, సేవకు ప్రతీక. పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ చట్టం, 1972 ప్రకారం, ఇది ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ ఉద్యోగులకు దీర్ఘకాలిక ఆర్థిక రక్షణ మరియు మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. గ్రాట్యుటీ ఎలా పనిచేస్తుంది, ఎలా లెక్కించబడుతుంది, మరియు దానిపై పన్ను ప్రయోజనాలు ఎలా ఉంటాయి అనే అంశాలను అర్థం చేసుకోవడం ద్వారా ఉద్యోగులు తమ భవిష్యత్తు ఆర్థిక భద్రతను మరింత బలపరచుకోగలరు. ఉద్యోగులు ఐదు సంవత్సరాల నిరంతర సేవ పూర్తి చేసినప్పుడు గ్రాట్యుటీ హక్కు పొందుతారు. ఇది ఉద్యోగి చివరి వేతనం మరియు సేవా సంవత్సరాల ఆధారంగా లెక్కించబడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇది పూర్తిగా పన్ను రహితం కాగా, ప్రైవేటు ఉద్యోగులకు ?20 లక్షల వరకు మినహాయింపు లభిస్తుంది. ఉద్యోగి ఐదు సంవత్సరాలు పూర్తి చేయకముందే మరణిస్తే, గ్రాట్యుటీ అతని నామినీ లేదా కుటుంబ సభ్యులకు చెల్లించబడుతుంది, తద్వారా ఈ ప్రయోజనం కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తుంది. ఇలాంటి విషయాలు తెలియక చాలా ప్రయివేటు సంస్థలలో ఉద్యోగస్తులు క్లెయిమ్ చేసుకోలేకపోతున్నారు.


# కృత్రిమ మేధస్సుతో గ్రామీణ భారత రూపాంతరం


– డా.సిహెచ్ నవీన్ కుమార్ రెడ్డి, పౌర స్పందన వేదిక

**అనంతపురం పెన్ పవర్ నవంబర్ 4 :** గ్రామీణ భారతదేశంలో పేదరిక నిర్మూలనకు ఉపాధి హామీకి ఆధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో విప్లవాత్మక సాంకేతిక మార్పులు ఆవశ్యకత ఏర్పడింది. 2005లో ప్రారంభమైన ఈ పథకం ఇప్పుడు కృత్రిమ మేధస్సు డేటా విశ్లేషణ సాంకేతికతను ఉపయోగించి చెల్లింపుల ఆలస్యం, వేతనాల క్షీణత పర్యవేక్షణలో లోపాల వంటి సమస్యలను పరిష్కరించడానికి ముందడుగు వేసింది. దేశ గ్రామీణ జనాభాలో సుమారు 30 శాతం మందికి సంవత్సరానికి 100 రోజుల వేతన ఉపాధి హామీ ఇవ్వడమే దీని ప్రధాన లక్ష్యం. 2024 సంస్కరణల కేంద్ర బిందువుగా కృత్రిమ మేధస్సు వినియోగం ఇంకా కొన్ని రాష్ట్రాలలో నత్తనడక వేస్తున్నది. ఏఐ ఆధారిత పద్ధతులు ఉద్యోగ అవసరాలను ముందుగా అంచనా వేసి, వనరుల కేటాయింపును సద్వినియోగం చేసుకోవడంలో అలాగే ప్రాజెక్టుల పురోగతిని ప్రత్యక్షంగా పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఏఐ సాధనాలు ప్రాంతాల వారీగా ఉపాధి అవసరాలను ముందుగానే అంచనా వేయడం ద్వారా సమయోచితంగా ఉద్యోగ కేటాయింపులు జరిగేలా చేస్తాయి కానీ ఈ సాంకేతికను ఉపయోగించుకోవడానికి స్థానిక సంస్థలు గ్రామీణాభివృద్ధి సిద్ధంగా లేవు.

ఈ సంస్కరణల్లో ప్రధానమైన సాంకేతిక ఆవిష్కరణ నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ . ఈ సిస్టమ్ జియో-ట్యాగింగ్ సాయంతో రోడ్లు, కాల్వలు, వరద రక్షణ నిర్మాణాలు వంటి ప్రాజెక్టులు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం అమలవుతున్నాయా అని రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తుంది. ఇది నిధుల లీకేజీలను తగ్గించి, బాధ్యత నిర్ధారిస్తుంది. కొత్త డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా కార్మికులు మొబైల్ లేదా వెబ్ యాప్‌ల ద్వారా పని కోసం దరఖాస్తు చేయగలరు, కేటాయింపులను తెలుసుకోవచ్చు, వేతన చెల్లింపుల స్థితిని వెంటనే తనిఖీ చేయవచ్చు. అలాగే ప్రెడిక్టివ్ అనలిటిక్స్ ఆధారంగా వలస, వ్యవసాయ చక్రాలు, స్థానిక అవసరాలపై పాత డేటాను విశ్లేషించి, మట్టి సంరక్షణ, వనరుల పెంపకం, పునరుత్పత్తి శక్తి ప్రాజెక్టుల వంటి పనులు సమాజ అవసరాలకు అనుగుణంగా రూపొందిస్తున్నారు. అలాగే కరకట్టల నిర్మాణం, చెరువుల్లో కుంటలు తలపిరులు వంకలు సూయిజ్ సప్లై ఛానెల్స్ మరమత్తులకు అలాగే నాలా వ్యవస్థను పటిష్టపరచడానికి డ్రోన్ వ్యవస్థను అనుసంధానం చేయాలి. ఈ ఏఐ ఆధారిత సాధనాలు ఇప్పటికే అమలులో ఉన్న డిజిటల్ చెల్లింపు విధానాలపై ఆధారపడి ఉన్నాయి, ఇవి నగదు లావాదేవీల లీకేజీలను గణనీయంగా తగ్గించాయి. అయితే, ఇంటర్నెట్ సదుపాయం లేని గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సవాళ్లు ఉన్నాయి. అందుకే ప్రభుత్వం సంప్రదాయ పద్ధతులతో కలిపి హైబ్రిడ్ పద్ధతిని అనుసరిస్తోంది. నారెగ పథకంలో చాలా కాలంగా ఉన్న సమస్యలు చెల్లింపు ఆలస్యం, వేతనాల క్షీణత, పర్యవేక్షణ లోపం వంటివి 2024 సంస్కరణలతో తగ్గుముఖం పట్టాయి. వేతనాలను ద్రవ్యోల్బణంతో అనుసంధానించి, పని పూర్తయ్యిన 15 రోజుల్లో చెల్లింపులు జరిగేలా ఏఐ ఆధారిత పద్ధతులు అమలు చేస్తున్నారు. పథకం పరిధిని విస్తరించి, ప్రకృతి వనరుల నిర్వహణ మరియు నైపుణ్యాభివృద్ధికి అనువైన ప్రాజెక్టులను కూడా చేర్చారు. కనీసం ఒక మూడవ వంతు మంది మహిళల పాల్గొనడం తప్పనిసరిగా చేయడం ద్వారా లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు, సమాన పనికి సమాన వేతనం దక్కుతుంది. ఏఐ విశ్లేషణ ఆధారంగా వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ప్రాధాన్యత ఇస్తున్నారు.ఒడిశాలోని వలస ప్రభావిత బ్లాకులలో లబ్ధిదారులకు అదనపు వేతనాలు ఇవ్వడం వంటి కొత్త చర్యలు కూడా ప్రవేశపెట్టబడ్డాయి. 2023%-%24 సంవత్సరానికి బడ్జెట్ ?60,000 కోట్లు తగ్గిన, ప్రభుత్వం ఏఐ ఆధారిత ఆడిట్‌లు మరియు సోషల్ ఆడిట్‌ల ద్వారా పారదర్శకతను, ఖర్చు తగ్గింపును సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నిపుణుల అంచనా ప్రకారం, ఈ సంస్కరణలు గ్రామీణ ఉపాధి సృష్టిని పెంచి, పట్టణ వలసలను తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచగలవు. అయితే అమలులో కొన్ని అడ్డంకులు కూడా ఉన్నాయి. కార్యాలయం ఆలస్యం, సాంకేతికతను అంగీకరించడంలో ప్రతిఘటన, గ్రామీణ కార్మికులలో డిజిటల్ అక్షరాస్యత లోపం. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం స్థానిక పంచాయతీ సామర్థ్యాన్ని పెంచడం పై దృష్టి సారించింది. అలాగే స్వచ్ఛంద సంస్థలతో భాగస్వామ్యం ద్వారా కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. తమిళనాడులో ఈ సంస్కరణలు విజయవంతమయ్యాయి. ఏఐ ఆధారిత అమలు విధానం స్థానిక ఉపాధి అవసరాలు తీరడమే కాకుండా మౌలిక వసతుల అభివృద్ధి చేసింది. "ఏఐ ఆధారిత జాతీయ ఉపాధి హామీ పథకం కేవలం ఉద్యోగాలు ఇవ్వడమే కాదు, గ్రామీణ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. భవిష్యత్తులో, 2030 నాటికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ప్రాజెక్టులను సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానం చేయడం ప్రభుత్వ లక్ష్యం. ఏఐ ఆధారిత ప్రణాళికలు పర్యావరణానికి అనుకూలమైన ప్రాజెక్టులను నిర్ధారించనున్నాయి. సమయానికి వేతనాలు రావడం, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం జీవితాలను మార్చేసిందని లబ్ధిదారులు అంటున్నారు. 2024 సంస్కరణలు కేవలం ఉపాధి హామీ పథకం కంటే ఎక్కువ. ఇవి గ్రామీణ భారతదేశాన్ని సాంకేతికంగా శక్తివంతం చేసే దిశగా ముందడుగు. కృత్రిమ మేధస్సు ఆధారంగా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, ఈ పథకం "ఉపాధి" నుండి "సుస్థిర అభివృద్ధి" దిశగా ప్రయాణిస్తోంది.

## జమ్మలమడుగు నియోజకవర్గంలో పర్యటించిన కలెక్టర్ చెరుకూరి శ్రీధర్





**జమ్మలమడుగు పెన్ పవర్ నవంబర్ 4 :** తాళ్లప్రొద్దుటూరు ఆర్&ఆర్ కాలనీలోని పోలీస్ స్టేషన్‌ను ఇంకో ప్రాంతంలో ఏర్పాటు చేసి .. పోలీస్ స్టేషన్ పరిధిలోని 80 సెంట్ల ఖాళీ స్థలంలో నిర్వాసిత కుటుంబాలకు ఇళ్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరిన తాళ్లప్రొద్దుటూరుకు చెందిన గండికోట నిర్వాసిత ప్రజలు, స్థానిక నాయకులు. అనంతరం ముద్దనూరు మండల పరిధిలోని గండికోట నిర్వాసిత గ్రామాలు కోడిగండ్లపల్లె, శెట్టివారిపల్లె లను ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించారు.

పరిహారం అందలేదని నిర్వాసిత గ్రామస్థుల అందజేసిన విన్నపాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్. అనంతరం గండికోట ప్రాజెక్టు, రిజర్వాయర్ ను పరిశిలించి.. నీటి మట్టం, ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్. గండికోట రిజర్వాయర్ లోకి పెన్నానీరు వచ్చే టన్నెల్ ద్వారాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

గండికోట ప్రాజెక్టు, రిజర్వాయర్, బ్యాక్ వాటర్, ముంపు గ్రామాలు, ఆర్&ఆర్ పెండింగ్ గ్రామాలు, అక్కడి సౌకర్యాలు తదితర అన్ని అంశాలపై ఎమ్మెల్యే, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్. కార్యక్రమంలో కలెక్టర్ వెంట పాల్గొన్న జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జిఎన్ఎస్ఎస్ ఎస్ఈ చిన్న కొండారెడ్డి, స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు

### 411 మంది గిరిజన కుటుంబాలకు

## నూతన ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ మంజూరు

**(3వ పేజీ తరువాయి)** అయితే డెలివరీ ఉంటుందో ఆ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నిరుపేదలైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

**ప్రధాన మంత్రి ఉజ్వల యోజన** (PMUY)

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు అందించే ఎల్పీజీ కనెక్షన్‌లకు సంబంధించి 14.2 కిలోల సిలిండర్‌కి భద్రతా డిపాజిట్ రూ.1700, 5 కిలోల సిలిండర్‌కి రూ.950, 5 కిలోల సిలిండర్‌కి రూ.1900గా నిర్ణయించారు. ప్రెషర్ రెగ్యులేటర్‌కి భద్రతా డిపాజిట్ రూ.150గా, సుప్రక గొట్టం (1.2 మీటర్లు) ధర రూ.100గా ఉంది. %ణ+జజ% బుక్‌లెట్ ధర రూ.25 కాగా, పంప్లెట్‌లు, సంస్థాపన/ప్రదర్శన/డాక్యుమెంటేషన్ ఖర్చు రూ.75గా నిర్ణయించారు.

ఈ విధంగా మొత్తం ఖర్చు 14.2 కిలోల సిలిండర్‌కి రూ.2050, 5 కిలోల సిలిండర్‌కి రూ.1300, 5 కిలోల సిలిండర్‌కి రూ.2250గా ఉంటుంది. ప్రతి %వ్రా+% కనెక్షన్‌కు ప్రభుత్వం (%వాపీజ% ద్వారా) డిపాజిట్ మొత్తాన్ని భరిస్తుంది. అదనంగా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ ద్వారా స్టవ్ ఖర్చు రూ.990 మరియు మొదటి రీఫిల్లింగ్ ఖర్చు రూ.889 భరించబడతాయని, మొత్తం వినియోగదారుడికి లభించే ప్రయోజనం రూ.3,929. ఈ విధంగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా లబ్ధిదారులు ఉచితంగా గ్యాస్ కనెక్షన్, స్టవ్ మరియు మొదటి రీఫిల్లింగ్ సౌకర్యం పొందుతారు. చమురు మార్కెటింగ్ కంపెనీ ద్వారా ఉచిత గ్యాస్ స్టవ్ ధర 990. మరియు మొదటి సిలిండర్ రీఫిల్ ఉచితముగా ఇవ్వడం జరుగుతుంది సిలిండర్ 889 మరియు ప్రతి సిలిండర్ పై 200 రూపాయల సబ్సిడీ ఇవ్వబడుతుంది. ఒకవేల లబ్ధిదారుడు 5 కిలోల %ణదీజ% కనెక్షన్ కొరినట్లైతే బడ్జెట్ (ప్రభుత్వ) మద్దతు ?2,050 మాత్రమే ఉంటుంది. అదనంగా 3200 మొత్తాన్ని ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా మంజూరు చేస్తారు. వివరించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### డిసెంబర్ నాటికి అన్ని మండలాల్లో

## కిచెన్ షెడ్స్ నిర్వహణలోకి రావాలి

**(3వ పేజీ తరువాయి)** నిర్మాణాల పురోగతిపై అన్ని డివిజన్ల ఆర్డీవోలు, సంబంధిత అధికారులతో వీసీ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో కడప నగరంలో స్మార్ట్ కిచెన్ మరియు సికె దిన్నె స్మార్ట్ కిచెన్ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ఈ స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఇదే స్పూర్తితోనే జిల్లాలో నూతనంగా 33 స్మార్ట్ కిచెన్ షెడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు.. అందులో ఇప్పటికే 23 స్మార్ట్ కిచెన్ల నిర్మాణ పనులు ప్రారంభం అయి వివిధ దశల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. మిగిలిన 10 స్మార్ట్ కిచెన్ల షెడ్ల నిర్మాణ పనులను కూడా రెండు రోజుల్లో ప్రారంభించాలన్నారు. ఇందులో స్థల కేటాయింపు, ఇసుక, కంకర సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ లో ఏర్పాటు చేసే.. పరికరాల కోసం టెండర్, కొనుగోలు మొదలైన అంశాలపై సమీక్షించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు తింటున్నారా ? లేదా ? అందులో నాణ్యత విషయమై వారి తల్లితండ్రుల నుండి ర్యాండంగా అభిప్రాయాలను కూడా సేకరించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా స్మార్ట్ ఫార్మింగ్ ఏర్పాటుకు ఆయా మండలాల్లో సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కూరగాయల తోటల పెంపకం, కొనుగోలు సంబందిత అంశాలపై ఎపి సీఎన్ఎఫ్, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ హాజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఇఓ శంషుద్దిన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, హౌసింగ్ పీడి రాజరత్నం, సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తమ పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలి




**నంద్యాల,పెన్ పవర్ నవంబర్ 04 :** రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించి తమ పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లో డి.పి.యం.యు ఆధ్వర్యంలో జరుగుతున్న టీ-ఐసీఆర్పీ ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించి తమ పంటకు తామే ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలని, మార్కెటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఒక లక్ష ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తరింపజేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం, వ్యవసాయ శాఖలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.


## విద్యార్థుల విజ్ఞానానిక సంపాదించుకోవాలి

– గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 4 :** విద్యార్థులు విలువలతో కూడిన విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని తద్వారా ఉన్నత స్థానాలు ఎదగాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ మంగళవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు సందర్శించి విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యం ఉన్నచోట వైద్యంతో కూడిన సస్త్రార చికిత్స ఎంత ముఖ్యమో అజ్ఞానం ఉన్నచోట జ్ఞానముతో కూడిన శాస్త్రీయ ప్రభావం అంత ముఖ్యమన్నారు. శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందే కొద్దీ మూఢనమ్మకాలు అందవిస్వాసాలు పటాపంచలే శాస్త్రీయ భావాలు ప్రజల్లో ఏర్పడతాయన్నారు. సైన్స్ సత్యానికి ప్రతిరూపమని శాస్త్రీయ దృక్పథాని మానవతావాదాన్ని సంస్కరణ వాదాన్ని శాస్త్రీయ పరిశీలన పెంపొందించడం ప్రతి పౌరుని విధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 మల్లేశ్వరరావు ,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే కృష్ణ చెకుముకి టాలెంట్ టెస్ట్ కన్వీనర్ వెంకన్న దొర పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




"శరణాగతి అంటే, తనపై పులి దాడి చేస్తున్నప్పటికీ, తన తల్లి ఒడిని చేరుటకై పరిగెత్తే పసిపిల్లవాడి స్థితి వంటిది!"
------ బాబూజీ

"Surrender is the sort of state where one feels like a child running to the lap of his mother even if a tiger attacks him!"
----- Babuji

## కడప నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్.మనోజ్ రెడ్డి





**కడప పెన్ పవర్ నవంబర్ 4 :** ఈరోజు అనగా ఉదయం నిర్వహించిన విజిట్ లో భాగంగా నార్త్ జోన్ నందు సందర్శించారు. నార్త్ జోన్ నందు ఉన్న అమీన్ పీర్ పెద్ద దర్గా నందు విజిట్ చేసారు. దర్గా వారు నిర్వహిస్తున్న URS -e- SHAREEF పండుగకు సంబంధించిన ఏర్పాట్లని పరిశీలించారు. దర్గా చుట్టూ పక్కల పరిసరాలు ఎప్పుడు క్లీన్ గా ఉండేలాగా చూసుకోవాలని,మరియు రోడ్స్ పై ఏలాంటి గుంతలు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులని ఆదేశించారు. ఈ విజిట్ లో కార్పొరేషన్ అధికారులు అడిషనల్ కమీషనర్, ఆరోగ్య అధికారి, డి ఈ, ఏ ఈ, ఎస్ ఐ, మరియు దర్గా పీఠాధిపతులు పాల్గొన్నారు. తరువాత కమీషనర్ గారు సంధ్య సర్కిల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ నందు సందర్శించారు. క్యాంటీన్ లోపల ఎప్పుడు నీట్ గా ఉండేలాగా, భోజనానికి వచ్చిన వారికి అసౌకర్యం కలిగించకూడదని ఆదేశించారు.

# ఆస్పత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయా

## - ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి



**కర్నూలు, పెన్ పవర్ నవంబర్ 04 :** ఆస్పత్రిలో వైద్య సేవలు బాగా అందుతున్నాయా అని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి రోగులను ఆరా తీశారు. మంగళవారం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని పలు వార్డులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా చిన్నపిల్లల వార్డు, ఆప్తమాలజీ (కంటి) ఓపి విభాగం, రేడియాలజీ విభాగం, అత్యవసర విభాగం, గైనిక్ వార్డు, ఫాలోఅప్ ఓపి విభాగాలను పరిశీలించారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యసేవలు, భోజనం, పరిశుభ్రత, సిబ్బంది ప్రవర్తన వంటి అంశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ& జనరల్ సర్జరీ వార్డు, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ వార్డు ను పరిశీలిస్తూ అక్కడే ఉన్న పేషెంట్ బంధువులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా అవసరం ఉంటే వైద్యులను పిలిస్తే వెంటనే స్పందిస్తున్నారా? వార్డులో రోజుకి ఎన్ని సార్లు వైద్యులు సందర్శిస్తున్నారు? పేషెంట్ లను బాగానే చూసుకుంటున్నారా? టాయిలెట్ మెయింటెనెన్స్ ఎలా ఉంది? ఏమైనా పరీక్షలకు, మందులకు బయటికి రాసి పంపిస్తున్నారా?డబ్బులేమైనా అడుగుతున్నారా?? సిబ్బంది ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అని కలెక్టర్ పేషెంట్ బంధువులను ఆరా తీశారు? వైద్యులు ఏమైనా అవసరం ఉండి పిలవగానే వెంటనే స్పందిస్తున్నారని, వైద్యులు వార్డులో రోజుకి 3, 4 సార్లు వస్తుంటారని, టాయిలెట్ లు శుభ్రంగా ఉంటాయని, పరీక్షలకు, మందులకు బయటికి పంపడం లేదని పేషెంట్ బంధువులు కలెక్టర్ కు వివరించారు... అత్యవసర విభాగాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ ప్రతి రోజు ఎంతమంది రోగులు అడ్మిట్ అవుతారని, ఏ ఏ జబ్బులతో అడ్మిట్ అవుతున్నారని కలెక్టర్ వైద్యులను ఆరా తీశారు? రోజూ 30 నుండి 40 మంది రోగులు వస్తున్నారని, అందులో రోడ్డు ప్రమాదాలు, కుక్క కాటు, పాము కాటు, జ్వరం, దగ్గు, ఆయాసం వంటి కేసులు అధికంగా ఉన్నాయని వైద్య సిబ్బంది కలెక్టర్ కి వివరించారు. ఫాలోఅప్ ఓపి విభాగంను పరిశీలిస్తూ ఎన్ని ప్రసవాలు జరిగాయని కలెక్టర్ వైద్యులను ఆరా తీశారు ? అక్టోబర్ నెలలో మొత్తం 293 ప్రసవాలు జరిగాయని, అందులో 235 సాధారణ ప్రసవాలు, 58 సిజేరియన్‌లు జరిగినట్టు కలెక్టర్ కు వైద్యులు వివరించారు. సిజేరియన్ ప్రసవాల శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యులను ఆదేశించారు.. ఆప్తమాలజీ విభాగంలో నెలకు సగటుగా 32 నుండి 40 కంటి ఆపరేషన్లు జరుగుతున్నాయని, వాటిలో ఎక్కువగా శుక్లాల ఆపరేషన్లు జరుగుతున్నట్టు వైద్యులు కలెక్టర్ కి వివరించారు. ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపీ, వార్డు లలో పేషంట్లతో మాట్లాడి వైద్య పరంగా వారికి అందజేస్తున్న సేవలు ఏ విధంగా ఉన్నాయి అని రోగుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందన్నారు... వైద్యులు ఏ విధంగా వైద్య సర్వీసులు అందిస్తున్నారు? ప్రతిరోజు వార్డు కి ఎన్నిసార్లు వచ్చి పేషంట్ లను చెక్ చేస్తున్నారు?? మెడిసిన్ ఇక్కడే రాస్తున్నారా లేదంటే బయటికి పంపిస్తున్నారా ?? డబ్బులేమైనా అడుగుతున్నారా?? సిబ్బంది ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా ?? భోజనం రోజూ పెడుతున్నారా ??: భోజనం రుచిగా ఉంటుందా ?? భోజనం సరిపోతుందా ?? లేదా ?? టాయిలెట్ లు శుభ్రంగా ఉంటున్నాయా? లేదా? అనే విషయాల గురించి అడగడం జరిగిందని, దీనిపై రోగులు సానుకూలంగా స్పందించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు... అన్ని వార్డులలో ఉన్న పేషెంట్లను వైద్యులు బాగా చూసుకుంటున్నారని, ముఖ్యంగా గైనిక్ వార్డులో వైద్య సేవలు చాలా బాగా అందిస్తున్నారని వారు సంతృప్తి వ్యక్తం చెందడం జరిగిందన్నారు... వైద్యులు బాగా సేవలు అందజేస్తే ప్రజల బాగా ఆదరిస్తారని దీని ద్వారా అర్థమైందన్నారు.. టాయిలెట్లను, వార్డులు చాలా బాగా శుభ్రంగా ఉంచారని కలెక్టర్ తెలిపారు.. నెలకు 11 వేల ఓపీ వస్తుందని, 1300 ఐపి కి ట్రాన్స్ఫర్ అవుతున్నారు అన్నారు.. అక్టోబర్ నెలలో మొత్తం 293 ప్రసవాలు జరిగాయని, అందులో 235



సాధారణ ప్రసవాలు, 58 సిజేరియన్‌లు జరిగాయని సిజేరియన్ ప్రసవాలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు..ఆప్తమాలజీ విభాగంలో కూడా ఆపరేషన్ లు బాగానే జరుగుతున్నాయని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు తహసిల్దార్ శేషఫణి, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు..

## కష్టపడే మనస్తత్వం ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా









**నంద్యాల, పెన్ పవర్ నవంబర్ 04 :** కష్టపడే మనస్తత్వం ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని రైతు నగర్ సమీపంలోని ఫంక్షన్ హాలులో జరిగిన ఇంటర్‌రైజ్ ఇన్‌స్పైర్ అవార్డ్స్–రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి స్పష్టమైన దిశను ఏర్పరుచుకోవాలని, తల్లిదండ్రులు, గురువులు మెచ్చుకునేలా క్రమశిక్షణతో, కృషితో ముందుకు సాగాలని సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ తర్వాత దేశవ్యాప్తంగా జరుగుతున్న ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యధిక స్థాయి పోటీ నెలకొంటుందని, వాటిలో విజయాలు సాధించాలంటే విశ్లేషణాత్మకంగా చదవడం అలవాటు కావాలని చెప్పారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 17 లక్షల మంది ఐఐటీ పరీక్షలు, 25 లక్షల మంది నీట్ పరీక్షలు రాయగా, సీట్లు కేవలం లక్ష మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అందుకే విద్యార్థులు పాఠ్యపుస్తకాల పట్ల మరింత శ్రద్ధ చూపాలని, సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని, చేసిన తప్పులనుంచి నేర్చుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఎదుగుదల కోసం తల్లిదండ్రులు చేస్తున్న కృషిని ఆమె ప్రశంసిస్తూ, విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్ భారత నిర్మాణానికి విద్యార్థులు సాంకేతికతతో పాటు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఇటీవల బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన సందర్భంగా విద్యార్థులు టాయిలెట్ల అవసరాన్ని వివరించగా, నిధులు లేకపోయినా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చానని, ఆ వెంటనే రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే సంస్థ స్పందించి అద్భుతమైన టాయిలెట్లు నిర్మించిందని కలెక్టర్ అభినందించారు. సంస్థ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చిందని చెప్పారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మదన్ మోహన్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా 'ఇంటర్‌రైజ్ ఇన్‌స్పైర్ అవార్డ్స్'ను నిర్వహించడం మా గర్వకారణమన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే మా లక్ష్యం" అని తెలిపారు. డీఈఓ జనార్ధన్ రెడ్డి, టోల్ ప్లాజా మేనేజర్ సుబ్రమణ్యం, ఎక్స్‌ప్రెస్ వే బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గత విద్యాసంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన 42 మంది విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా 20 ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్లకు కూడా మెమెంటోలు ప్రదానం చేశారు.

## పిఎం జన్మన్ క్రింద చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలు మార్చి 31 నాటికి పూర్తి కావాలి

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ నవంబర్ 04 :** ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం జన్మన్) క్రింద గిరిజన గూడాల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ గారు పిఎం జన్మన్ మరియు ధర్తి ఆబా జంజాతియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వెంకటశివ ప్రసాద్, హౌసింగ్ పీడీ శ్రీహరి గోపాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పిఎం జన్మన్ కింద మొత్తం 556 ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, ఇప్పటివరకు 18 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయన్నారు. గ్రౌండింగ్‌లో ఉన్న 281 ఇళ్లు, ఇంకా ప్రారంభించని 257 ఇళ్లను వెంటనే ప్రారంభించి, మార్చి 31వ తేదీ నాటికి అన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ హౌసింగ్ పీడిని ఆదేశించారు. కపిలేశ్వరం నుండి జనాలగూడెం వరకు 7.1 కిలోమీటర్ల రహదారి నిర్మాణం నాణ్యతతో డిసెంబరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. వెలుగోడు, కొట్టాలచెరువు, భైర్లుటి గూడెలలో కేటాయించిన వసతి గృహాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

త్రాగునీటి కనెక్షన్లు అవసరమైన చోట ఇవ్వాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను, అలాగే సెల్ టవర్‌ల ఏర్పాటు కోసం అనువైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ధర్తి ఆబా జంజాటియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద గులాంఅలియాబాద్ తాండా, రాళ్ల కొత్తూరు గ్రామాలకు 116 ఇళ్లు కేటాయించబడ్డాయని, వాటి నిర్మాణాన్ని కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా 7 సీసీ రోడ్లు, వాటర్ సప్లై, విద్యుత్ కనెక్షన్లు వంటి మౌలిక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డులకు సంబంధించి జిల్లాలో ఇంకా 1,779 కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పిఎం ఉజ్వల యోజన కింద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, గిరిజన గూడాల్లోని అందరికీ గ్యాస్ కనెక్షన్లు అందించాలన్నారు. భైర్లుటి గూడెం, గులాంఅలియాబాద్ తాండాలలో ఏర్పాటైన నైపుణ్య కేంద్రాల ద్వారా యువతకు ఉపాధి కల్పించాలన్నారు. జ్యూట్ బ్యాగ్స్, ప్రసాద కప్స్, నన్నారి తయారీ వంటి చిన్నతరహా కార్యకలాపాల్లో పాల్గొనే గిరిజన మహిళలకు అవసరమైన చేయూతను అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## గిరిజన కుటుంబాలకు నూతన ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ మంజూరు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు,పెన్ పవర్ నవంబర్ 4 :** జిల్లాలో 411 మంది గిరిజన కుటుంబాలకు నూతన ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయుచున్నాము అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం సమయంలో స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దీపం-2 పథకం PMUY కింద ఎల్పిజి కనెక్షన్లను పొందడానికి కావలసిన అర్హతలు మరియు లబ్ధిదారులు అవగాహన కార్యక్రమాలపై సంబంధిత ఆర్డీవోలతో, ఎమ్మార్వోలతో, డిప్యూటీ తాహసిల్దార్లతో, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సివిల్ సప్లై అధికారి శంకరన్, సివిల్ సప్లై మేనేజర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎవరు కూడా గ్యాస్ కనెక్షన్ లేకుండా ఉండకూడదు మరియు గిరిజన కుటుంబాలలో ప్రతి ఒక్క కుటుంబం గ్యాస్ ఉండే విధంగా చూడాలని రెవిన్యూ అధికారులు ఆదేశించారు. రెవిన్యూ శాఖ అధికారులు ఎస్టీ కాలనీలలో ప్రతి ఇల్లును సందర్శించి గ్యాస్ కనెక్షన్ ఉన్నదా లేనిదా రీ వెరిఫికేషన్ ద్వారా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. PMUY కనెక్షన్ కు అర్హత పొందాలంటే దరఖాస్తుదారు ఉన్న ఇంటిలోని ఎ ఇతర కుటుంబ సభ్యుని పేరు మీద కూడా ఏ చమురు మార్కెటింగ్ కంపెనీ నుండి వేరే ఎల్పిజి కనెక్షన్ ఉండకూడదు. దరఖాస్తుదారు మాత్రం గ్యాస్ ఏజెన్సీలో వేలిముద్ర ద్వారా kyc చేయవలెను మరియు ఇతర కుటుంబ సభ్యులకు సంబంధించి ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు సమర్పించవలెను. కేంద్ర ప్రభుత్వం వారు మొత్తం 25 లక్షల ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లుకనె 2025-26 ఆర్థిక సంవత్సరానికి అందజేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు, డెలివరీ ఏ ఇంటికి అయితే డెలివరీ ఉంటుందో ఆ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నిరుపేదలైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

**ప్రధాన మంత్రి ఉజ్వల యోజన :**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు అందించే ఎల్పీజీ కనెక్షన్‌లకు సంబంధించి 14.2 కిలోల సిలిండర్‌కి భద్రతా డిపాజిట్ రూ.1700, 5 కిలోల సిలిండర్‌కి రూ.950, 5 కిలోల సిలిండర్‌కి రూ.1900గా నిర్ణయించారు. ప్రెషర్ రెగ్యులేటర్‌కి భద్రతా డిపాజిట్ రూ.150గా, సుప్రక గొట్టం (1.2 మీటర్లు) ధర రూ.100గా ఉంది. DGCC బుక్‌లెట్ ధర రూ.25 కాగా, పంఫ్లెట్‌లు, సంస్థాపన/ప్రదర్శన/డాక్యుమెంటేషన్ ఖర్చు రూ.75గా నిర్ణయించారు. ఈ విధంగా మొత్తం ఖర్చు 14.2 కిలోల సిలిండర్‌కి రూ.2050, 5 కిలోల సిలిండర్‌కి రూ.1300, 5 కిలోల సిలిండర్‌కి రూ.2250గా ఉంటుంది. ప్రతి LPG కనెక్షన్‌కు ప్రభుత్వం డిపాజిట్ మొత్తాన్ని భరిస్తుంది. అదనంగా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ ద్వారా స్టవ్ ఖర్చు రూ.990 మరియు మొదటి రీఫిల్లింగ్ ఖర్చు రూ.889 భరించబడతాయని, మొత్తం వినియోగదారుడికి లభించే ప్రయోజనం రూ.3,929. ఈ విధంగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా లబ్ధిదారులు ఉచితంగా గ్యాస్ కనెక్షన్, స్టవ్ మరియు మొదటి రీఫిల్లింగ్ సౌకర్యం పొందుతారు. చమురు మార్కెటింగ్ కంపెనీ ద్వారా ఉచిత గ్యాస్ స్టవ్ ధర 990 మరియు మొదటి సిలిండర్ రీఫిల్ ఉచితముగా ఇవ్వడం జరుగుతుంది సిలిండర్ 889 మరియు ప్రతి సిలిండర్ పై 200 రూపాయల సబ్సిడీ ఇవ్వబడుతుంది.

## దైవాన్ని తెలుసుకోవాలంటే?

### - సివి భాస్కర్ రెడ్డి


**కడప పెన్ పవర్ నవంబర్ 4 :** అత్యంత పురాతన కాలంలో, కొన్ని వేల సంవత్సరాల క్రితం, రాజా జనక మహర్షి అష్టావక్రుడిని మూడు ముఖ్యమైన ప్రశ్నలు అడిగారు :

వైరాగ్యాన్ని (అనాసక్తి/నిర్లిప్తతను) ఎలా పొందగలను?
విముక్తిని (మోక్షాన్ని/లిబరేషన్‌ను) ఎలా సాధించగలను?
ఉన్నత జ్ఞానాన్ని (Higher Knowledge) ఎలా పొందగలను?

అష్టావక్ర మహర్షి, "ఓ మహా రాజా! ఈ లక్షణాలలో ఒకదానిని పెంపొందించుకో" అని కొన్ని గుణాలను వివరించారు. ఆయన ఐదు గుణాలను పేర్కొన్నా, ఈ రోజు మీరు చెప్పిన ఒక ముఖ్యమైన గుణం గురించి మాత్రమే ఇక్కడ వివరిస్తున్నారు.

**ఆయన చెప్పిన ముఖ్యమైన గుణం:**

దయ మరియు కరుణ (Kindness and Compassion).
సందేశం యొక్క సారాంశం (Essence of the Message):
అష్టావక్ర మహర్షి సందేశం యొక్క అంతరార్థం ఏమిటంటే:
మీరు దైవాన్ని తెలుసుకోవాలంటే (to realize God),
బంధాల నుండి విడిపోవాలంటే (to detach yourself),
ఉన్నతమైన జ్ఞానాన్ని పొందాలంటే (to attain higher knowledge),
అత్యంత ప్రాథమికమైన ఈ రెండు లక్షణాలను (దయ మరియు కరుణ) మీలో పెంపొందించుకోవాలి.

సాధారణంగా వైరాగ్యం, జ్ఞానం అంటే కఠినమైన సాధనలు, తపస్సు, లేదా అన్నింటినీ వదిలివేయడం అనుకుంటారు. కానీ అష్టావక్రుడు, నిజమైన విముక్తి అనేది మన మనసులో, మన అంతర్గత గుణాలలో ఉందని సూచించారు.

దయ (Kindness) అంటే ఇతరుల పట్ల మంచిగా ఉండటం, హాని చేయకుండా ఉండటం. కరుణ (Compassion) అంటే ఇతరుల బాధను చూసి చలించడం, వారికి సహాయం చేయాలనే కోరిక కలిగి ఉండటం.

ఈ గుణాలు మన మనసులోని అహంకారాన్ని (Ego) తగ్గిస్తాయి మరియు మనల్ని ప్రపంచంలోని ప్రతి జీవికి కలిపి ఉంచుతాయి (connects us to every being). మనస్సు ఇతరుల సేవలో లీనమైనప్పుడు, అది స్వార్థం (selfishness) మరియు బంధాల (attachments) నుండి వాటంతట అవే విముక్తి పొందుతుంది. ఈ విధంగా, దయ, కరుణల ద్వారా వైరాగ్యం, ఉన్నత జ్ఞానం, మోక్షం వంటి ఉన్నత స్థితులు సులభంగా, సహజంగా లభిస్తాయని అష్టావక్ర మహర్షి బోధించారు.

## "కడప పురుషుల కేంద్ర కారాగారము, ప్రత్యేక మహిళా కారాగారం ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్లు విజిట్, న్యాయ విజ్ఞాన సదస్సు






**కడప పెన్ పవర్ నవంబర్ 4 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు–మరియు–జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ–మరియు–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు కడప పురుషుల కేంద్ర కారాగారము మరియు ప్రత్యేక మహిళా కారాగారాలను, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది, లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, లీగల్ ఎయిట్ బాక్సులను పరిశీలించడం జరిగినది, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, మానసిక వ్యాధులతో బాధపడే ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సకాలంలో మందులను వాడాలని తెలియజేశారు, వైద్యాధికారికి తగు సూచనలు ఇవ్వడం జరిగినది, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పురుషుల మరియు ప్రత్యేక మహిళ కారాగారముల సూపరింటెండెంట్ లు, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

## ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనంను ప్రజలకు అందించాలి : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు,పెన్ పవర్ నవంబర్ 04 :** అన్న క్యాంటీన్ లలో ప్రతి రోజు నాణ్యతతో కూడిన భోజనమును ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ సమీపములో ఉన్న అన్న క్యాంటీన్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ల ద్వారా అందచేస్తున్న భోజనం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు.. అక్కడే భోజనం చేస్తున్న ఎమ్మిగనూరు చిన్న కమేలి విధికి చెందిన వలి బాషా, మహబూబ్ బాషా లతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఇక్కడికి వచ్చి భోజనం చేస్తారా?? భోజనం రుచిగా ఉంటుందా?? సరిపోయేంత భోజనం పెడుతున్నారా?? క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుతారా?? అనే విషయాలను కలెక్టర్ వారిని ఆరా తీశారు?? భోజనం రుచిగా పెడుతున్నారని, సరిపోయినంత పెడుతున్నారని, క్యాంటీన్ శుభ్రంగా ఉంచుతున్నారని, ప్రతిరోజు ఇక్కడే భోజనం చేస్తామని చాలా బాగుంటుందని కలెక్టర్ కి తెలిపారు. అనంతరం కలెక్టర్ నేరుగా భోజనం వండిస్తున్న ప్రదేశం వద్దకి వెళ్ళి అన్నం, పప్పు, సాంబార్, కర్రీ లను పరిశీలిస్తూ అక్కడే ఉన్న అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ వచ్చిన ప్రజలకు సరిపోయేంత భోజనం పెడుతున్నారా?? మధ్యాహ్నం భోజనం ఏ సమయానికి ఇక్కడికి వస్తుంది?? ప్రతి రోజు ఎంతమంది భోజనం చేస్తున్నారు?? కర్రీ సరిపోతుందా?? సమస్యలు ఏమైనా ఉన్నాయా?? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణతో పేదవాడికి వైద్యం దూరం





- మండల వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జోరుగా కోటి సంతకాల సేకరణ.
- సర్పంచులు, ఎంపిటిసిలు వైసీపీ ముఖ్య నేతలతో జోరుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 04.** ముంచంగిపుట్టు మండల పరిధిలో గల జోలపుట్టు, బరడ, బుంగాపుట్టు, సుజనకోట, కరిముక్కిపుట్టు, ఏనుగురాయి, జ్రెల పంచాయితీల పలు గ్రామాలలో వైసిపి అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసీపీ సర్పంచ్ లు, ఎంపిటిసిల ఆధ్వర్యంలో రాష్ట్ర మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా మంగళవారం నిర్వహించారు. బోంద్రుగూడలో జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో అరబీరు జగబంధు మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలలు ప్రైవేట్ కరణ చేయడం ద్వారా పేదవాడికి వైద్యం దూరమవుతుందని, గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా మెడికల్ కాలేజీలను నిర్మించారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసిపి అధినేత ఆదేశాలతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 23 పంచాయతీల పరిధిలో ముమ్మరం చేస్తున్నామన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసిపి నాయకుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు మంగళవారం జోరుగా సాగాయని వైసిపి మండల పద్మారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దొర నీలకంఠం, డి పోర్తిమ, వి రమేష్, నరసింగరావు, బి భాగ్యవతి, ఎంపీటీసీలు బి కమల, ఏం సుబ్బలక్ష్మిలతో పాటు వైసిపి నేతలు ఎన్ సురేష్, ఏండి సులేమాన్, రాంప్రసాద్, దశరథ్, శుక్ర, భగత్రం, అర్జున్, అధిక సంఖ్యలో ప్రజలు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## పద్మనాభం బీసీ కాలనీలో బోరు ఏర్పాటు



**పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 04.** పద్మనాభం బీసీ కాలనీలో తాగునీటి సమస్యల పరిష్కారానికి కొత్త బోరు ఏర్పాటు చేయబడింది. స్థానిక ఎంపీపీ కే. రాంబాబు ప్రత్యేకంగా చర్యలు తీసుకొని బోరు మంజూరు చేయించగా, డ్రిల్లింగ్ పనులు ప్రారంభమయ్యాయి.
ఈ బీసీ కాలనీలో సుమారు 40 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో తాగునీటికి సమీపంలో బోరు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త బోరు ఏర్పాటుతో కాలనీ ప్రజలకు తాగు నీటి సమస్య నుండి ఉపశమనం లభించిందని కాలనీవాసులు సంతోషించారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్ నాయుడు తదితరులు నాయకులు ప్రారంభించారు

## ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం గంటా శ్రీనివాసరావు



**భిమిలి, పెన్ పవర్,నవంబర్ 04.** :టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి అండగా నిలిచిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రమాద వశాత్తు ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు బీమా పత్రాలను అందజేశారు. ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు రూ.15 లక్షల విలువైన బీమా చెక్కులను మంగళవారం ఎం.వి.పి కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామానికి చెందిన కోరాడ సత్యవతి, వేములవలస గ్రామానికి చెందిన గెద్దం సావిత్రి, పద్మనాభం మండలం బాందేవపురం గ్రామానికి చెందిన పొట్నూరు పైడిరాజు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి ప్రాణం. వారిని గౌరవించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం మన బాధ్యత అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కార్యకర్తల కోసం ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గుర్తుచేశారు.
కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గండ్రెడ్డి రమేష్, సాగి కృష్ణమూర్తి రాజు, కాళ్ల సత్యనారాయణ, బంగారు నాయుడు, అప్పలనాయుడు, అంగటి రాము, బమ్మిడి తారక్ తదితరులు పాల్గొన్నారు.

## రింతాడ నూతిబంద గ్రామస్తుల శ్రమదానంతో రోడ్డులో తుప్పలు తొలగింపు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 4 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా నూతిబంద గ్రామస్తులు, యువతి–యువకులు కలిసి గ్రామంలోని సీసీ రోడ్డు మరియు అంతర్రాష్ట్ర రహదారి వెళ్లే రోడ్డు ఇరువైపులా తుప్పలను తొలగిస్తూ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పరిసరాలు, రోడ్డు ఇరువైపులా తుప్పలు ఉండటం వల్ల అసౌకర్యం ఉన్నందున, గ్రామస్తులు యువకులతో కలిసి శ్రమదానంతో తుప్పలు, పొదలను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, పీసా కార్యదర్శి రాజేష్ కుమార్, పంచాయతీ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ కుమారి, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ఆశ కార్యకర్త తలుపులమ్మ, గ్రామ యువతి–యువకులు బాలకృష్ణ, శ్రీను, మహేష్, చిన్నల రావు, ప్రవీణ్, ప్రసాద్, నవీన్, యశ్వంత్, ధారబాబు, కిరణ్, పండు, అనూష, లోవ మరియు గ్రామస్తులు, మహిళలు, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు. శ్రమదాన కార్యక్రమం అనంతరం ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ వారందరినీ అభినందించి, గ్రామంలో త్రాగునీటి ట్యాంక్‌ను పంచాయతీ క్లాప్ మిత్రల చేత క్లోరినేషన్ చేసి పరిశుభ్రతను కొనసాగించడం కోసం మార్గదర్శక సూచనలు ఇచ్చారు. గ్రామస్తులకు ఈ కార్యక్రమం ద్వారా పరిసరాలను శుభ్రంగా ఉంచడం, తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన పెంచినట్లు సోమేశ్ కుమార్ తెలిపారు.

## తుఫాను బాధిత మత్స్యకారులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**అల్లిపురం పెన్ పవర్ నవంబర్ 4:** తుఫాను బాధిత మత్స్యకారులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు. సహాయం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి ఇటువంటి వారికి మానవతా దృష్టితో సహాయం చేయాలని అభిలాషించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పి వి రమణ, సిపిఐ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.
సుమారు ఏడుగురు మత్స్యకారులకు నిత్యవసర సరుకులు అందజేసినట్లు వెల్లడించారు.
50 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఆయిల్,
కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలు, కేజీ పంచదారను తుఫాను బాధిత మత్స్యకారులకు అందజేసినట్లు వెల్లడించారు.
ఇటీవల వచ్చిన మొందా తుఫాను సమయంలో 32 వ వార్డులో పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పడం జరిగిందన్నారు.
అవసరమైన వారికి సహాయం చేసినట్లు వెల్లడించారు.
ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల మంచి కోసం తాను ఏమి చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.
రాజకీయాలకతీతంగా అందరికీ తాను



## పాఠశాల లలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు.

- ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం, కొమరాడ.నవంబర్ 4 పెన్ పవర్.** కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో రెండు లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పాఠశాల కళావేదికను, మరియు కంప్యూటర్ ల్యాబ్ ను మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %ఽ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అలాగే మండల కేంద్రంలో 38 లక్షల నిధులతో ఎం.ఆర్.సి నూతన భవనానికి మరియు సాంఘిక సంక్షేమ పాఠశాలలో 18 లక్షల నిధులతో నూతన సైన్స్ ల్యాబ్ కు ఎమ్మెల్యే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో జరిగే సమావేశాలకు,పిల్లల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ యొక్క కళ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం అనేది చాలా అవసరమని,ప్రతి విద్యార్థిని కంప్యూటర్ గురించి తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు,ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, జనసేన మండల కన్వీనర్ శ్రీకర్,బిజెపి మండల కన్వీనర్ సురేష్,నాయకులు రాఘవ,హరిప్రసాద్ భానుజీరావు,కిషోర్,బత్తిలి శ్రీను,నూకరాజు,సత్యనారాయణ,ఉపేంద్ర, అనంత్,లక్ష్మణరావు,బలరాం,కృష్ణం నాయుడు,కిరణ్,రామకృష్ణ,శ్రీకాంత్,కృష్ణ, సత్యనారాయణ, బూత్,యూనిట్,క్లస్టర్ ఇన్చార్జిలు,కూటమి నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## కేజిహెచ్‌కు డివిస్ ల్యాబొరేటరీస్ CSR విరాళం

రూ.2.50 లక్షల విలువైన రోగుల కూర్చోనే చైర్లు అందజేత




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 04 :** కింగ్ జార్జ్ ఆసుపత్రి రోగుల సౌకర్యార్థం డివిస్ ల్యాబొరేటరీస్ సంస్థ సామాజిక బాధ్యత కార్య క్రమం భాగంగా రూ.2.50 లక్షల విలువైన 3 సీటర్ల 25 రో చైర్లను విరాళంగా అందజేసింది.
ఈ కార్యక్రమంలో కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, సిఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ ఉ. శ్రీహరి, రేడియేషన్ ఆంకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.
డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ, డివిస్ ల్యాబొరేటరీస్ సామాజిక బాధ్యతగా చేసిన ఈ సేవ అభినందనీయమని తెలిపారు. ఆసుపత్రి లో చికిత్స కోసం వచ్చే రోగులు, వారి బంధు వులకు ఈ చైర్లు ఎంతో సౌకర్యాన్ని అందిస్తా యి, అని ఆమె పేర్కొన్నారు.
కేజిహెచ్ అభివృద్ధికి డివిస్ ల్యాబొరేటరీస్ వంటి సంస్థలు ముందుకు రావడం సంతోషకర మని అధికారులు అభిప్రాయపడ్డారు.ఽ

## కడుగుల, గోమావీధి గ్రామాల్లో బిర్సాముండా జయంతి-జన జాతీయ గౌరవ దివస్ ర్యాలీ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 4:** ఆదివాసి స్వతంత్ర సమరయోధుడు బిర్సాముండా జయంతి ఉత్సవాలు ఈ నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరుపుకుంటున్న నేపథ్యంలో, మంగళవారం రింతాడ గ్రామ పంచాయతీకి చెందిన కడుగుల, అసరాడ గోమావీధి గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వేడుకల్లో ప్రజలతో జన జాతీయ గౌరవ దివస్ ర్యాలీను నిర్వహిస్తూ, బిర్సాముందా జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆదివాసులు ఆత్మగౌరవంతో జీవించాల్సిన అవసరంను ఆకర్షించారు. ప్రజలకు ప్రభుత్వం ఆదివాసులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించడం కోసం ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరా నవీన్, డిజిటల్ అసిస్టెంట్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ లలిత, అగ్రికల్చర్ అసిస్టెంట్ సౌందర్య, స్థానికులు, మహిళలు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బిర్సాముండా స్వతంత్ర పోరాటం మరియు ఆదివాసి ఆత్మగౌరవానికి గౌరవం తెలియజేసినట్టు చెప్పారు.

## దేవుడి సేవ చేశాను... ఎన్ని కావాలంటే అన్ని కేసులు పెట్టుకోండి

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లా పలాసలోని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట జరిగి 9మంది భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, ఓనర్ హరి ముకుంద పండాస్పందించారు. దమ్ముంటే.. తనపై ఒకటి కాదు 10 కేసులు పెట్టుకోండి అని ఆయన ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అంతా శ్రీనివాసుడు చూసుకుంటాడు అని అన్నారు. భక్తులు కోసం, మంచి జరుగుతుందని ఆలయంకట్టానని ఆయన చెప్పారు. ఆలయం కట్టడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన పని లేదన్నారు.నా సొంత స్థలంలో, నా సొంత డబ్బుతో దేవాలయం నిర్మించుకున్నానని ఆయన వివరించారు. పేదలకు సాయంచేయడానికి కార్యక్రమాలు చేస్తున్నా అని వెల్లడించారు. తొక్కిసలాట మరణాలతో నాకేం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అంతమంది భక్తులు వస్తారని నాకు కూడా తెలియదన్నారు హరి ముకుంద పండా. దేవుడిగుడికి పర్మిషన్ లేంటి? అని ఆయన ప్రశ్నించారు.నాకు 94ఏళ్లు. ఒక్కసారిగా జనం వచ్చేశారు. వారిని కంట్రోల్ చేయలేకపోయాను. నేను పక్కకి వెళ్లిపోయాను. నా మీద కేసు పెట్టుకోండి. టెంపుల్ కట్టానని కేసుపెట్టుకోండి. నా జాగాలో నా డబ్బుతో టెంపుల్ కట్టాను. ఎవరి పర్మిషన్ అవసరం లేదు. ఈ గుడిలో నాకు పైసా రాదు. రోజూ నేనే నా చేతి నుంచి డబ్బులు పెడతాను. బియ్యం బస్తాలు తెప్పించాను. ప్రసాదం చేయించిభక్తులకు పంచి పెడతాను. 9 మంది చనిపోయారో, 10 మంది చనిపోయారో, 50 మంది చనిపోయారో నాకు తెలీదు.నాకు తెలిసిందల్లా ఒక్కటే.. దేవుడి సేవ. ఉదయం లేచినప్పటి నుంచి శ్రీనివాసుడి సేవ చేసుకుంటాను.గుడికి వచ్చినోళ్లకు జాగ్రత్తగా వెళ్లండి అని చెబుతాను. దేవుడి ప్రసాదం ఇస్తారు తిని వెళ్లండి అని చెప్తాను. ప్రభుత్వానికి దమ్ముంటే నాపై 10 కేసులు పెట్టుకోమనండి. నేను ఏం తప్పు చేశాను? ఎవరినైనా కొట్టానా?తిట్టానా? నా ఇంట్లో డబ్బు తీసుకెళ్లి అన్నం వండి పేదలకు, భక్తులకు పెడుతున్నా. నాపై కేసు ఎందుకు పెడుతుంది?. దమ్ముంటే కేసు పెట్టండి. ఏం కేసు పెడతారో పెట్టుకోండి" అని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఓనర్‌హరి ముకుంద పండా అన్నారు.యానికి ఎంతో చరిత్రతిరుమల తిరుపతి శ్రీవారి దర్శనానికి ప్రతిరోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. కొన్ని గంటల పాటు క్యూలైన్లలో నిలబడినా తనివితీరా స్వామివారి దర్శనం కలగకపోవచ్చు. స్వామివారిని కనులారా
దర్శించుకోవడానికి మళ్లీ మళ్లీ వెళ్లే భక్తులు కూడా ఉంటారు.ఏపీలోని పలాసకు చెందిన హరిముకుంద పండా పన్నెండేళ్ల క్రితం తిరుమలకు వెళ్లారు. స్వామివారి దర్శనం సంతృప్తికరంగా జరగలేదని బాధపడ్డారు. దీంతోఆయన కుటుంబం తిరుమల లాంటి ఆలయాన్నే పలాసలో నిర్మించాలని సంకల్పించింది. ఏడేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించగా, 2023లో పూర్తయింది. ఇవాళ అదే కాశీబుగ్గలో తొక్కిసలాట జరగడం విషాదకరం.ముకుంద పండాకు ఇప్పుడు 97 ఏళ్లు దాటాయి. హిందువులందరిలాగే ఆయనకు కూడా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి అంటే విపరీతమైన భక్తి. ఒకరోజు స్వామిని దర్శించుకోవటానికి తిరుపతి వెళ్లారు.స్వామి వారిని దర్శించుకునే సమయంలో ఆలయ సిబ్బంది ఆయనకు ఇబ్బంది కలిగించారు.స్వామిని తనివితీరా దర్శించుకోనివ్వకుండా పక్కకు నెట్టేశారు. దాంతో వెంటనే అక్కడి నుంచి ముకుంద పండా పలాసావచ్చేశారు. తీవ్ర మనోవేదనకు గురయ్యారు.తల్లి ఇచ్చిన సూచనతో.. మహోన్నతమైన కార్యం..తన స్వామిని కళ్లారా చూడలేకపోయానని మదనపడ్డారు. అదే విషయాన్ని తన తల్లికి చెప్పారు. వెంటనే తన తల్లి పలాసాలోనే అటువంటి ఆలయాన్ని నిర్మించమని చెప్పిందట. అదే తడవుగా ముకుంద పండా ఆలయపనులు ప్రారంభించారు.అందుకు పలాసా నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో 12 ఎకరాలు భూమిని వాడారు. ఐదేళ్లలో ఆలయాన్ని నిర్మించారు. తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎలా ఉంటుందో అదేవిధంగా కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ఆలయాన్ని నిర్మించారు.కొన్ని విషయాలు మనిషిని ఎంతవరకైనా తీసుకెళ్తాయో, అనుకున్నది సాధించేలా చేస్తాయో ముకుంద పండా ద్వారా అందరికి మరోసారి తెలిసింది. 97 ఏళ్లవయసులో కూడా తానే గుడి పనులు అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ముకుంద పండా ఒడిశా రాజ కుటుంబానికి చెందిన వారు. ఆయన తల్లి నిత్యం అమ్మవారి ఉపాసన చేస్తూ తమ ఇంటికి వచ్చిన వారికి
దానధర్మాలు చేస్తూ ఉంటారు. ఎవరితోనూ మాట్లాడరు.నిత్యం దైవ ధ్యాన నిమగ్నులై ఉంటారు. ఆమెకు ఒక్కగానొక్క కుమారుడు హరిముకుంద పండా. ఆయనే పగలనక, రాత్రనక ఐదేళ్లు కష్టపడి ఎవరి దగ్గరా ఒక్కరూపాయి కూడా ఆశించకుండా కొన్ని కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణాన్ని నిర్విరామంగా కొనసాగించారు. ఈ ఆలయ నిర్మాణానికి ఏ ఇంజనీర్ సహాయం కూడా తీసుకోలేదు.తన తల్లి విష్ణుప్రియ వాస్తు శాస్త్రంలోప్రజ్ఞురాలు కావడంతో ఎక్కడ ఏ ఆలయ నిర్మాణం చేయాలి? ఏ విగ్రహం పెట్టాలి? శిల్పాలు ఏ విధంగా ఉండాలి? అనే వాటిలో తల్లి ఆదేశం ప్రకారం ముకుంద నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయంలో శిల్పకళకు ప్రాధాన్యంఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు జైపూర్ నుంచి అనేక ఏకశిల విగ్రహాలను తెప్పించి ప్రతిష్ఠించారు.

## బైకు ను ఢీ కొన్న ప్రైవేటు బస్సు బోల్తాపడి ప్రయాణికులకు గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** లింగపాలెం మండలం జూబిలి నగర్ గ్రామ శివారులో భారతి ట్రావెల్స్ ప్రవేట్ బస్సు బోల్తా పడింది. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం నుంచి బస్సు హైదరాబాద్ బయలుదేరింది. ధర్మాజీగూడెం మరియులింగపాలెం గ్రామాలలో 15 మంది ప్రయాణికులు ఎక్కినట్టు సమాచారం. బస్సు లింగపాలెం గ్రామ శివారులో ఉన్న వైన్ షాపు దగ్గరలో ఒక బైక్ ని ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోతున్న సమయంలో జూబిలి నగర్ గ్రామ శివారుటర్నింగ్ వద్ద బోల్తా పడింది. 15 మంది ప్రయాణికులలో ఒక వ్యక్తి బస్సు కిందే వుండిపోయాడు. మిగతావారిని ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స కోసం తరలించారు. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరిస్థితి కూడావిషమంగా వుంది.

## రామయ్యకు వెండి గజవాహనం వితరణ

**భద్రాద్రి కొత్తగూడెంపెన్ పవర్:** : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి హైద్రాబాద్ కు చెందిన ఎన్నారై శంకర్ నారాయణ,రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 31 కేజీల వెండితో తయారుచేసిన 40 లక్షల రూపాయల విలువ గల వెండి గజ వాహనంను ఆలయ ఈఓ దామోదర్ రావు చేతులమీదుగా ఆలయానికి అందచేసారు. దాతలు 2022 లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొక్కు చెల్లించుకునే విధంగా మొక్కుకున్నమొక్కుకున్న వారు ఈరోజు ఆ గజవాహనాన్ని ఆలయానికి అందచేసారు.ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఉపయోగించే విధముగా ఈ గజ వాహనం ను ఆలయ అర్చకులు ఉపయోగించనున్నారు.

## వరంగల్ భారీ వర్షం

**వరంగల్: పెన్ పవర్:** నగరంలో భారీ వర్షం కురుస్తోంది. ఈదురు గాలులతో కూడిన వాన కురుస్తోంది. నగరవ్యాప్తంగా సుమారు 30 నిమిషాల నుంచి వర్షం కురుస్తుంది. రహదారులు జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏనుమముల వ్యవసాయ మార్కెట్లో పత్తి, మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి.

## బిచ్చగాళ్లు అప్డేట్ అయ్యారోచ్

**నల్గొండ:హైదరాబాద్ పెన్ పవర్:** అడుక్కునే బిచ్చగాళ్లు అప్డేట్ అయ్యారు. ఇప్పుడు స్కానర్లు పెట్టుకొని.. దానం చేయండి బాబూ అంటున్నారు. ఈ దృశ్యం మచ్చ గిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టపై చోటు చేసుకుంది. బిచ్చం అడిగితే అందరూ చిల్లర లేవు.. ఫోన్ పే, గూగుల్ పే ఉంది" అని చెప్తున్నారని ఒక బిచ్చగాడు ఫోన్ పే స్కానర్ పట్టుకొని అడుక్కుంటున్నాడు.

## నల్గొండలో అకాల వర్షం... అందోళను అన్నదాతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి జిల్లా పరిధిలో పలు ప్రాంతాల్లో అకాల వర్షం కురుస్తోంది. దాంతో అన్నదాతలు ఆందోళనలో పడ్డారు. వరి, పత్తి పంట మళ్ళీ తడుస్తుండటంతో.. రైతుల బాధ వర్ణనాతీతం. సకాలంలో ధాన్యం కొనుగోలుచేయడంలో అధికార యంత్రాంగం వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పలు ఐకేపీ, పీయేసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఇప్పటికే మెంథా తుఫాన్ ఎఫెక్టుతో ఇబ్బందులు పడ్డ రైతులను.. ప్రస్తుత వర్షాలు మరింత భయపెడుతున్నాయి. వలిగొండ, బీబీనగర్,పోచంపల్లి, బోనగిరి మండలాల్లో ధాన్యం తడవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## జగన్ పర్యటన నేపథ్యంలో చెకోపోస్టుల ఏర్పాటు

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు గూడూరు మండలంలోని రామరాజుపాలెం గ్రామానికి పర్యటనకు రానుండగా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. రామరాజు పాలెం వెళ్ళే మార్గం వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అటుగా వెళ్ళే వారిని నిలువరించే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ శ్రేణులు ర్యాలీగా వెళ్లడానికి అనుమతి లేదని పేర్కొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్...

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఇటీవల డైవర్షన్ పాలిటిక్స్ అనే మాట ప్రధానంగా వినిపిస్తోంది. ప్రభుత్వంపై ఏవైనా విమర్శలు, పాలనా వైఫల్యాలు బయటపడినప్పుడు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నది ఒక వాదన. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అదే మాట వినిపిస్తోంది. ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే తరహా విమర్శలు చేసేది. ఇప్పుడు అవే విమర్శలు వైసీపీ నేతలు చేస్తుండడంతో డైవర్షన్ పాలిటిక్స్ అంటే ఏంటి అనే చర్చ ప్రజల్లో ఉంది. అయితే ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కూటమి ప్రభుత్వానికి అంత అవసరం ఏమి వచ్చిందన్నది ఒక వాదన. దానికి వైసీపీ నుంచి వస్తున్న కారణాలు.. కాశీబుగ్గ తొక్కిసలాట, తుఫాన్ అని చెబుతున్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే ఈ తరహా ఆరోపణలు చేశారు.కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటన ప్రభుత్వ వైఫల్యంగా చెబుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. భక్తులు భారీగా తరలి వస్తారని తెలిసి పోలీస్ శాఖ నిర్లక్ష్యం చేసింది అన్నది వైసిపి ఆరోపణ. అయితే అది ప్రముఖ దేవస్థానం కాదు. దేవాదాయ శాఖ పరిధిలో లేదు. ఆ శాఖ అధికారుల పర్యవేక్షణలో లేదు. ఆపై నిర్వాహకులు సైతం తాము పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు. అంత మంది భక్తులు వస్తారని కూడా అంచనా వేయలేకపోయామని చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించింది. ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించింది. క్షతగాత్రులతోపాటు తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. మంత్రి నారా లోకేష్ నుంచి మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వరకు అంత శ్రీకాకుళం వచ్చారు. ఆ జిల్లా మంత్రులతో పాటు కేంద్ర
మంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అలాంటప్పుడు తొక్కిసలాట ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్ట్ జరగడం అని వైసిపి చెప్పడం ఎంతవరకు కరెక్ట్.ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అది తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫానుగా మారి ఏపీ తీరంపై విరుచుకుపడుతుందని హెచ్చరించింది. అది మొదలు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రజలను అప్రమత్తం చేసింది. ముందస్తు హెచ్చరికలు పంపింది. తుఫాను ముందస్తు చర్యలు చేపట్టింది. యుద్ధ ప్రాతిపదికన పనులు కోసం కోటి రూపాయల చొప్పున ప్రతి జిల్లాకు కేటాయించింది. అర్ధరాత్రి వరకు సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ సచివాలయంలోనే గడిపారు. మంత్రి లోకేష్ అయితే రాత్రంతా సచివాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తుఫాను సహాయ చర్యల్లో సైతం ప్రభుత్వం ముందు వరుసలో నిలిచింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించింది. నిత్యవసరాలను పంపిణీ చేసింది. పంట నష్టం నివేదికను తయారు చేసింది. పరిహారం కూడా అందించేందుకు ప్రకటన చేసింది. కానీ తుఫాను సహాయ చర్యల్లో ప్రభుత్వం వెనుకబడిపోయిందని.. అందుకే జోగి రమేష్ అరెస్టు జరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.విపత్తులతో పాటు ప్రమాదాలు చెప్పి రావు. అవి సహజం కూడా. అయితే ఇప్పుడు ఈ రెండు విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమయిందని.. అందుకే కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పడం విశేషం. అధినేత జగన్మోహన్ రెడ్డి తుఫాను బాధితులను పరామర్శించలేదు. అంతెందుకు ప్రభుత్వ విధానాలపై వైసీపీ పోరాటాలు, ఆందోళనలు చేసిన సమయంలో అరెస్టు చేసి ఉంటే దానిని డైవర్షన్ పాలిటిక్స్ అంటారు.
కానీ విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం చక్కగానే పనిచేస్తుంది. ఇటువంటి సమయంలో డైవర్షన్ పాలిటిక్స్ ప్రభుత్వానికి అవసరమా? అన్నది ప్రశ్న. కానీ ఇప్పుడు వైసీపీ లేనిపోని అంశాలపై పోరాడుతుందే తప్ప.. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయడం లేదన్నది హైలెట్ అవుతోంది. అది అంతిమంగా ఆ పార్టీకే నష్టం.

# అప్పులతో సాగేదెలా...




**విజయవాడ, నవంబర్ 4 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన కుదరడం లేదు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పేరుతో విపరీతంగా ఖర్చు కనిపిస్తోంది. ఆ ఖర్చుకు ఆదాయానికి పొంతన ఉండటంలేదు. ఎప్పటికప్పుడు ఆదాయం పెరుగుతున్నా ఖర్చులు అంత కంటే ఎక్కువే పెరుగుతున్నాయి. ఆర్బీఐ ఇచ్చే సెక్యూరిటీల వేలం కాకుండా.. ఇతర మార్గాల ద్వారానూ రుణాలు సేకరిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలిస్తుంది. ఇలా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలంపెట్టి తీసుకువస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. వార్షిక బడ్జెట్‌లో రూ. 79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది. ఇప్పుడు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరించాలని ఇండెంట్ దాఖలు చేసింది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకూ సొంత ఆదాయం నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అప్పులతోనే అభివృద్ధి పనులు చేయాలి. అమరావతికి ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తున్నాయి కాబట్టి అమరావతి పనులు చురుకుగా సాగుతున్నాయి. పోలవరం పనులకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తోంది. కేంద్ర పథకాల ద్వారా వస్తున్న నిధులను సమర్థంగా వాడుకోవడంతో చాలా వరకూ పనులు సాగుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాల పనులు అలా కొనసాగిస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న అదనపు ఖర్చుల వల్ల.. లోటు పెరిగిపోతోంది. రుణాల చెల్లింపులకు తోడు... ఇతర మార్గాలలో తీసుకు వచ్చిన రుణాలకు చెల్లింపులు చేయాల్సి ఉండటంతో ఆ భారం పెరుగుతోంది. ఆదాయం పెంచుకోకపోతే సమస్యలు వస్తాయని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిపాదనలు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల అన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను కూడా సూచించాల్సి ఉంటుంది.ప్రభుత్వానికి ఆదాయం పెరగడం అంటే ప్రధానంగా పన్నులు పెంచడమే ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పన్నులు ఏ రూపంలోనూ పెంచలేరు. కానీ పరోక్ష పద్దతిలో మాత్రం పన్నులు పెంచడం ద్వారా ప్రజలకు నొప్పి తెలియకుండా చేయవచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఆ పరోక్ష పన్నుల క్రియేటివిటీని చూపించేందుకు ప్రభుత్వం ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు.. అవి పెరుగుతూనే పోతున్నాయి.

# మళ్లీ వేడెక్కిన రాజకీయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**
వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేష్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేస్తారని గత కొద్ది రోజుల నుంచి ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లిన మరుసటి రోజు.. అదీ ఆదివారం జరగడంతో పాటు కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన ను డైవర్షన్ ను చేసేందుకు జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం మేరకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని, ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఎందుకుంటుందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారునిజానికి మాజీ మంత్రి జోగి రమేష్ ను రెండు రోజుల క్రితమే ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచే ఆయన అరెస్ట్ జరిగి తీరుతుందని అందరూ అంచనా వేసుకుంటున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జనార్ధనరావును విచారించిన సమయంలో తనకు మూడు కోట్ల సాయం చేస్తానని, ఆఫ్రికాలో డిస్టలరీని పెట్టుకోవచ్చని జోగి రమేష్ ఆశపెట్టడం వల్లనే తాను నకిలీ మద్యం తయారీకి ఉపక్రమించానని చెప్పాడు. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నేత జయచంద్రారెడ్డి సహకారం తీసుకుని ములకల చెరువులో నకిలీ మద్యం తయారీని ఏర్పాటు చేసుకోవాలని కూడా తనకు జోగి రమేష్ ససూచించినట్లు పోలీసుల విచారణలో జనార్ధనరావు వెల్లడించిన విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.. కానీ మూడు కోట్ల రూపాయలు జనార్ధన్ రావుకు ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయించాల్సిన అవసరం జోగి రమేష్ కు ఎందుకుంటుందని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. జోగి రమేష్ కు, జనార్ధనరావుకు సంబంధం లేదని కేవలం రాజకీయ కక్షతోనే జోగి రమేష్ పై ప్రభుత్వం ఈ అక్రమ కేసు బనాయించిందన్నది వైసీపీ నేతల ప్రధాన ఆరోపణ. నాడు చంద్రబాబు నివాసం పై దాడికి వెళ్లినందుకు కక్ష కట్టి జోగి పై ఈ కేసును బనాయించారని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియాలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. జోగి రమేష్ కూడా కొన్ని రోజుల నుంచి తనను ఈ కేసులో అరెస్ట్ చేస్తారని తెలిసి, ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన కనకదుర్గ గుడిలోనూ ప్రమాణం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద జోగి రమేష్ అరెస్ట్ తో రాజకీయ రగడ మాత్రం మొదలయింది.

## వరల్డ్ కప్ గెలిపించినా జట్టులో నో ప్లేస్: ICC టీమ్ ఆఫ్ ది టోర్నీలో హర్మన్‌కు దక్కని చోటు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నో ఏండ్ల నిరీక్షణకు తెరదించుతూ భారత మహిళల క్రికెట్ జట్టుకు వన్డే వరల్డ్ కప్ అందించిన టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్?కు ఒకింత నిరాశ ఎదురైంది. ఐసీసీ ప్రకటించిన ఉమెన్స్ వరల్డ్ కప్-2025 టీమ్ ఆఫ్ ది టోర్నీలో హర్మన్?కు చోటు దక్కలేదు. భారత్?ను విశ్వవిజేతగా నిలిపిన హర్మన్?ను టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఐసీసీ ఎంపిక చేయలేదు. కాగా, ఈ మెగా టోర్నీలో హర్మన్ అంచనాల మేర రాణించలేదు.

సెమీస్‌లో బలమైన ప్రత్యర్థి ఆస్ట్రేలియాపై భారీ లక్ష్య ఛేదనలో కెప్టెన్ ఇన్నింగ్స్ (89) తప్పా.. తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు హర్మన్. వరల్డ్ కప్?లో వరుసగా మూడు మ్యాచుల ఓటమి పాలుకావడంతో ఇండియా సెమీస్?కు వెళ్లడం క్లిష్టంగా మారింది. దీంతో హర్మన్ కెప్టెన్సీపైన విమర్శలు వచ్చాయి. కానీ చివరకు ఇండియాను టోర్నీ విజేతగా నిలిపి విమర్శల చేత ప్రశంసలు అందుకుంది టీమిండియా కెప్టెన్. కాగా, ఉమెన్స్ వరల్డ్ కప్-2025 టీమ్ ఆఫ్ ది టోర్నీని ఐసీసీ మంగళవారం (నవంబర్ 4) ప్రకటించింది. ఐసీసీ ప్రకటించిన ఈ జట్టులో టోర్నీ విజేత భారత్ నుంచి ముగ్గురికి చోటు దక్కింది. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న స్టార్ ప్లేయర్స్ స్మృతి మందనా, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ భారత్ నుంచి ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నీకి ఎంపికయ్యారు. దక్షిణాఫ్రికా సారథి లారా వోల్వార్డ్ ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నీ కెప్టెన్?గా ఎంపికైంది. ఐసీసీ జట్టులో ఇండియా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల నుంచి ముగ్గురి చొప్పున ఎంపికయ్యారు. పాకిస్తాన్, ఇంగ్లాండ్ టీముల నుంచి ఒక్కొక్కరికి చోటు దక్కింది. 12వ ప్లేయర్?గా ఇంగ్లాండ్ క్రీడాకారిణి నాట్ స్కైవర్ బ్రంట్ సెలెక్ట్ అయ్యింది. కాగా, స్వదేశంలో జరిగిన ఉమెన్స్ వన్డే వరల్డ్ కప్?లో భారత మహిళల జట్టు విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో సౌతాఫ్రికాను మట్టికరిపించి.. తొలి ఐసీసీ వరల్డ్ కప్ కలను సాకారం చేసుకున్నారు ఇండియా అమ్మాయిలు.

**ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 జట్టు:**
స్మృతి మంధాన (భారత్), లారా వోల్వార్ట్ (సి) (దక్షిణాఫ్రికా), జెమిమా రోడ్రిగ్స్ (భారత్), మారిజానే కాప్ (దక్షిణాఫ్రికా), ఆష్లీ గార్డనర్ (ఆస్ట్రేలియా), దీప్తి శర్మ (భారత్), అన్నాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా), నాడిన్ డి క్లర్క్ (దక్షిణాఫ్రికా), సిద్రా నవాజ్ (%ఔఖ%) (పాకిస్తాన్), అలనా కింగ్ (ఆస్ట్రేలియా), సోఫీ ఎక్లెస్టోన్ (ఇంగ్లాండ్), 12వ ప్లేయర్ నాట్ స్కైవర్ బ్రంట్ (ఇంగ్లండ్)

## అభిషేక్ శర్మ సంగతి మా పేసర్లు చూసుకుంటారు: ఆసీస్ స్పిన్నర్ కునెమన్



టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, అయితే అతడిని కట్టడి చేసే సత్తా తమ పేసర్లకు ఉందని ఆస్ట్రేలియా స్పిన్నర్ మ్యాట్ కునెమన్ ధీమా వ్యక్తం చేశాడు. గురువారం గోల్డ్ కోస్ట్ స్టేడియంలో ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 జరగనుంది. ఈ నేపథ్యంలో, కునెమన్ మీడియాతో మాట్లాడాడు. అభిషేక్‌ను 'సీరియస్ టాలెంట్'గా అభివర్ణించిన కునెమన్, అతడి వికెట్‌ను త్వరగా తీయడం తమకు ఎంతో కీలకమని అభిప్రాయపడ్డాడు.

"మా పేసర్లు జేవియర్ బార్ట్‌లెట్ లేదా బెన్ డ్వార్షుయిస్ తొలి రెండు ఓవర్లలోనే అతని వికెట్ తీస్తారని ఆశిస్తున్నా. అతను అద్భుతమైన ప్రతిభావంతుడు. మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడతాడు. అతడిని త్వరగా ఔట్ చేస్తేనే మేం మ్యాచ్‌పై పట్టు సాధించగలం" అని కునెమన్ వివరించాడు. భారత బ్యాటింగ్ లైనప్‌ను నిలువరించాలంటే ఆరంభంలోనే వికెట్లు తీయడం ముఖ్యమని అన్నాడు.

గోల్డ్ కోస్ట్ స్టేడియంలో టీమిండియా అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం ఇదే తొలిసారి. సొంత మైదానంలో ఆడనుండటంపై కునెమన్ సంతోషం వ్యక్తం చేశాడు. "ఇక్కడ ఆడటాన్ని నేను ఎంతో ఇష్టపడతాను. నా కుటుంబసభ్యులు, స్నేహితులను కలవడం ఆనందంగా ఉంది. ఈ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది" అని అంచనా వేశాడు.

ఈ మైదానం ఆస్ట్రేలియన్ ఫుట్‌బాల్ లీగ్ కోసం నిర్మించారని, దాని ఆకారం చాలా విభిన్నంగా ఉంటుందని కునెమన్ తెలిపాడు. "ఇది చాలా విచిత్రమైన ఆకారం ఉన్న గ్రౌండ్. ఇక్కడ పరుగులు బాగా రావచ్చు, అలాగే బౌలర్లకు దెబ్బలు కూడా పడొచ్చు. కొన్ని చోట్ల బౌండరీలు పెద్దగా, మరికొన్ని చోట్ల చిన్నగా ఉంటాయి. ఈ మైదానంలో మాక్స్‌వెల్‌కు మంచి రికార్డు ఉంది. అతని సలహాలు తీసుకుంటాను" అని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ వేలంపై చర్చ జరుగుతున్నప్పటికీ, తన దృష్టి మొత్తం ఆస్ట్రేలియాకు ఆడటంపైనే ఉందని కునెమన్ స్పష్టం చేశాడు. "ఐపీఎల్‌లో ఆడాలని ఎవరికైనా ఉంటుంది. కానీ ఒక స్పిన్నర్‌గా అవకాశం దక్కించుకోవడం చాలా కష్టం. అందుకే దాని గురించి ఎక్కువగా ఆలోచించను. నా ప్రాధాన్యత ఆస్ట్రేలియాకు ఆడటానికే" అని కునెమన్ తేల్చి చెప్పాడు.

## బిగ్ బాష్ లీగ్ 2025-26 నుంచి అశ్విన్ ఔట్.. చివరి క్షణంలో ఏమైందంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** బిగ్ బాష్ లీగ్ 2025-26 ఎడిషన్ నుంచి భారత మాజీ స్పిన్నర్ అశ్విన్ తప్పుకున్నాడు. మోకాలి గాయం కారణంగా బీబీఎల్ నుంచి వైదొలుగుతున్నట్లు ఈ మేరకు అశ్విన్ ప్రకటించాడు. బీబీఎల్ మిస్ అవుతున్నందుకు చాలా బాధగా ఉందని.. ప్రస్తుతం తన దృష్టి గాయం నుంచి కోలుకుని బలంగా తిరిగి రావడంపై ఉందని తెలిపాడు.

సిడ్నీ థండర్ యాజమాన్యం, ఆటగాళు , అభిమానులు నాపై చూపించిన ప్రేమానురాగాలకు కృతజ్ఞుడనని పేర్కొన్నారు. సిడ్నీ యాజమాన్యం మా మొదటి సంభాషణ నుండే నన్ను క్లబ్‌లో భాగమని భావించేలా చేశారని ధన్యవాదాలు తెలిపాడు. రాబోయే సీజన్‌లో ఆడలేకపోయినా జట్టుతో ఉండి ఆటగాళ్లు, అభిమానులను ఉత్సాహపర్చేందుకు ఆస్ట్రేలియా వెళ్లాలనుకుంటున్నానని చెప్పాడు. అశ్విన్ గాయంపై సిడ్నీ థండర్ తీవ్ర నిరాశ వ్యక్తం చేసింది. ఈ మేరకు సిడ్నీ థండర్ జనరల్ మేనేజర్ ట్రెంట్ కోప్లాండ్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. అశ్విన్ మోకాలి గాయం గురించి తెలిసి సిడ్నీ థండర్‌లోని ప్రతి ఒక్కరూ దిగ్భ్రాంతి చెందారని పేర్కొన్నారు. గాయం కారణంగా BBL 15 సీజన్ మొత్తానికి అశ్విన్ దూరమయ్యాడని తెలిపారు. అతను త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు.


కాగా, అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్?కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత విదేశీ లీగులలో ఆడాలని అశ్విన్ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆస్ట్రేలియాలో జరిగే బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్స్?తో అశ్విన్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. దాంతో ఈ టోర్నీలో పాల్గొంటున్న హై ప్రొఫైల్ ఇండియన్ క్రికెటర్‌గా అశ్విన్ ఘనత సాధించాడు. కానీ దురదృష్టవశాత్తూ గాయం కారణంగా బీబీఎల్?లో అరంగ్రేటం చేయకుండానే గాయం కారణంగా టోర్నీకి దూరమయ్యాడు. 2025-2026 బిగ్‌బాష్ లీగ్ సీజన్ 2025, డిసెంబర్ 14 నుంచి మొదలుకానుంది.

**బీబీఎల్ 15 సిడ్నీ థండర్ జట్టు:**
వెస్ అగర్, టామ్ ఆండ్రూస్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్, సామ్ బిల్లింగ్స్ (ఇంగ్లాండ్) ఒల్లీ డేవిస్, లాకీ ఫెర్గూసన్ , మాథ్యూ గిల్కేస్, క్రిస్ గ్రీన్, ర్యాన్ హాడ్లీ, షాదాబ్ ఖాన్ (పాక్), సామ్ కాన్స్టాస్, నాథన్ మెక్ఆండ్రూ, బ్లేక్ నికితారాస్, అడియన్ ఓ'కానర్, డేనియల్ సామ్స్, తన్వీర్ సంఘ, డేవిడ్ వార్నర్.

## మాస్ ఫార్ములా జాన్వీకి వర్కౌట్ అయ్యేనా?







అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ బాలీవుడ్ కి ఎలాంటి రోల్స్ తో లాంచ్ అయిందో తెలిసిందే అక్కడి ట్రెండ్ కి తగ్గ కథలు, పాత్రలు ఎంచుకుని ప్రయాణం మొదలు పెట్టింది. ఇప్పటి వరకూ చేసిన పాత్రలన్నీ క్లాసిక్ రోల్స్ గానే కనిపిస్తున్నాయి. తొలి సినిమా %-%ధడక్%-% లో ప్యూర్ లవ్ స్టోరీలో కనిపించింది. ప్రేమ కోసం పరితపించే గాళ్ పాత్రలో అలరించింది. ఆ తర్వాత జాన్వీ పోషించిన పాత్రలన్నీ మరింత క్లాసిక్ గా కనిపిస్తాయి. మధ్యలో %-%గుంజన్ సక్సేనా: ది కార్గిల్ గాళ్%-% లో ఓ కొత్త తరహా పాత్రతో విమర్శకుల ప్రశంసలందుకుంది. మొత్తంగా జాన్వీ బాలీవుడ్ కెరీర్ ఇంత వరకూ చూసుకుంటే క్లాసిక్ రోల్సే హైలైట్ అవుతాయి.

అయితే అందుకు భిన్నంగా సౌత్ లో అమ్మడి ప్రయాణం మొదలైందని చెప్పొచ్చు. తొలి సినిమా %-%దేవర%-% లో మాస్ గాళ్ పాత్రలో అలరించింది. తంగ పాత్రలో అమ్మడు మాస్ గా హైలైట్ అయింది. అమ్మడి ఆహార్యం, యాస భాషలు తనకే కొత్త అనుభూతిని పంచాయి. ప్రస్తుతం %-%పెద్ది%-%లో నటిస్తోంది. ఇందులో అమ్మడు మోడ్రన్ మాస్ అమ్మాయి గా కనిపించబోతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్తో జాన్వీ పాత్ర ఎలా ఉంటుందన్నది ఓ ఐడియా వచ్చింది. అచ్చియమ్మ అనే పాత్రలో కనిపించబోతుంది.

జాన్వీ లాంటి అందమైన అమ్మాయి ఏకంగా 50 ఏళ్లు వెనక్కి వెళ్లి మరీ అచ్చియమ్మ అనే పేరు పెట్టాడంటే? పాత్ర కూడా ఆ పేరుకు తగ్గట్టే ఉంటుందని తెలుస్తోంది. ఈ సినిమా కూడా పీరియాడిక్ నేపథ్యంతో కూడుకున్నదే. చరణ్ ఊర మాస్ లుక్.. ఎంచుకున్న క్రీడా నేపథ్యం..అందులో హీరో ఆట తీరు చూస్తుంటే? పక్కా మాస్ బొమ్మగా చెప్పొచ్చు. జాన్వీ పాత్ర కూడా అలాగే ఉంటుంది. చరణ్ ప్రియురాలి పాత్రలో జాన్వీ కనిపించనుంది.చరణ్ మాస్ ఎలివేషన్ ఎలా ఉంటుందో ? చెప్పాల్సిన పనిలేదు. ఆ పాత్రను జాన్వీ 100 శాతం మ్యాచ్ చేయాలి. ఈ విషయంలో దర్శకుడు బుచ్చిబాబు ఎగ్జిక్యూషన్ ఎలా ఉంటుంది? అన్నది చూడాలి. సుకుమార్ స్కూల్ నుంచి వచ్చిన దర్శకుడు కావడంతో? ఆ విషయంలో ఎక్కడా తగ్గడు అనే అంచనాలు బలంగా ఉన్నాయి. మరి మాస్ ఎలివేషన్ జాన్వీకి మార్కెట్ లో ఎలాంటి ఐడెంటిటీ తీసుకొస్తుందా? అన్నది చూడాలి. ఇలాంటి పాత్రతో కనెక్ట్ అయితే రెండు రకాల ఉపయోగాలున్నాయి. టాలీవుడ్ సహా కోలీవుడ్ లో కూడా అమ్మడికి అవకాశాలు సులభం అవుతాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com